
యాడ్స్ తక్కువ ధరకే
రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు విస్తరించిన 'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్, లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు : 6281086394 ను సంప్రదించగలరు ఎడిటర్ : చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 204 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 21 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 204 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 21 WEDNESDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00

# ఏపీలో కొత్తగా ఏడు ఎయిర్ పోర్టులు ? ఎక్కడెక్కడంటే..?



అమరావతి: ఏపీలో తాజాగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు వేగంగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా కేంద్రం నుంచి అందివచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని భావిస్తోంది.ఇదే క్రమంలో కేంద్రంలో పౌర విమానయాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో రాష్ట్రంలో కొత్త ఎయిర్ పోర్టులు నెలకొల్పేందుకు ప్రతిపాదనలు పంపింది. దీనిపై కేంద్రం తాజా అప్ డేట్ ఇచ్చింది.రాష్ట్రంలోని నెల్లూరు, కాకినాడ, కుప్పం, నాగార్జున సాగర్, ప్రకాశం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో కొత్తగా ఎయిర్ పోర్టుల నిర్మాణం కోసం కేంద్రానికి రాష్ట్రం ప్రతిపాదనలు పంపింది. దీనిపై స్పందించిన కేంద్ర పౌరవిమానయానశాఖ ఆయా జిల్లాలలో ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఉన్న అనుకూలతలపై అధ్యయనానికి అంగీకరించింది. ఆయా జిల్లాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణం చేపడితే ఎంత ఖర్చవుతుంది ? ప్రయాణికుల స్పందన ఎలా ఉంటుంది ? ఎయిర్ ట్రాఫిక్ ఎలా ఉందన్న దానిపై అధ్యయనం చేయనుంది.ఇప్పటికే రాష్ట్రంలో తిరుపతి, విజయవాడ, విశాఖలో ఉన్న రెగ్యులర్ ఎయిర్ పోర్టులతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఎయిర్ స్ట్రిప్స్ ఉన్నాయి. వీటిలో సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు చేస్తోంది. వీటికి అదనంగా భోగాపురం ఎయిర్ పోర్టు కూడా వచ్చే ఏడాది అందుబాటులోకి రానుంది. అలాగే ప్రస్తుతం ఉన్న ఎయిర్ పోర్టుల్లో ట్రాఫిక్ పెంపు, కొత్త సర్వీసులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. కేంద్ర పౌరవిమానయానమంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడు సహకారంతో ఎంపీలు ఇదే ప్రయత్నాల్లో ఉన్నారు.

# ఏపీలో మరో 15వేల ఉద్యోగాల కల్పన దిశగా హెచ్‌సీఎల్ అడుగులు



అమరావతి: ఏపీలో తన కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు హెచ్‌సీఎల్ సన్నాహాలు చేస్తోంది. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన హెచ్‌సీఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, అసోసియేట్ వైఎస్ ప్రెసిడెంట్ శివప్రసాద్‌లు మరో 15వేల ఉద్యోగాల కల్పనకు సుముఖత వ్యక్తం చేశారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సీఎల్ సంస్థలో 4,500 మందికి ఉద్యోగాలు లభించాయి. విస్తరణ ద్వారా రాష్ట్రంలో మరో 5,500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఫేజ్ -2లో భాగంగా నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు.ఐటీలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన్సస్, సిల్క్ డెవలప్‌మెంట్‌లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు, గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాల్సిందిగా హెచ్‌సీఎల్ ప్రతినిధులు మంత్రి లోకేశ్ ని కోరారు.

# ఎంపాక్స్ 'కొవిడ్' కాదు.. వ్యాప్తి నియంత్రించొచ్చు: డబ్ల్యూహెచ్‌ఓ



దిల్లీ: కరోనా సృష్టించిన కలవరాన్ని మర్చిపోతున్న తరుణంలో తాజాగా ఎంపాక్స్ కలకలం రేపుతోంది. ఆఫ్రికా దాటి పలు దేశాలకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది.ఈ ఆందోళన సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన మాట కాస్త ఊరటనిస్తోంది. ఎంపాక్స్ కొవిడ్ కాదని, దాని వ్యాప్తిని నియంత్రించొచ్చని తెలిపింది.డబ్ల్యూహెచ్‌ఓలో యూరప్ రీజినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాన్స్ క్లుగే మీడియాతో మాట్లాడుతూ.. ఎంపాక్స్ వ్యాప్తిని నియంత్రించేందుకు, నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో ప్రపంచం స్పందించే తీరు కీలకమని వ్యాఖ్యానించారు. "దీనిని కలిసికట్టుగా ఎదుర్కోవాలి. మనం ఈ వైరస్‌ను నియంత్రిస్తామా..మరోసారి నిర్లక్ష్యం, భయం వైపు వెళ్తామా..అనేది మన స్పందనపై ఆధారపడి ఉంటుంది. రానున్న ఏళ్లలో ఐరోపా, ప్రపంచానికి ఇది మరో పరీక్షే'' అని హెచ్చరించారు.ఇదిల ఉంటే..మంకీపాక్స్ పై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు..బంగ్లాదేశ్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని నౌకాశ్రయాల దగ్గర కూడా నిఘా పెంచాలని, మంకీపాక్స్ లక్షణాలు ఉన్న వారెవరైనా కనిపిస్తే వెంటనే తెలపాలని పేర్కొంది. మంకీపాక్స్ వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేందుకు, చికిత్స చేసేందుకు వీలుగా దేశరాజధాని దిల్లీలోని రామ్ మనోహర్ లోహియా, సఫ్దర్‌జంగ్, లేడీ హార్డింగ్ ఆసుపత్రులను ఆరోగ్యమంత్రిత్వశాఖ గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంకీపాక్స్ నోడల్ కేంద్రాలుగా తమ పరిధిలోని కొన్ని ఆసుపత్రులను గుర్తించాలని పేర్కొంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం.. 2022 నుంచి ఇప్పటివరకు 116 దేశాలకు ఎంపాక్స్ వైరస్ విస్తరించింది. మొత్తం 99,176 కేసులు నమోదయ్యాయి. ఇటీవల కాంగోలో వేగంగా వ్యాపిస్తోంది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 15,600 కేసులు నమోదు కాగా 537 మరణాలు సంభవించాయి. భారత్‌లో 2022 నుంచి ఇప్పటివరకు 30 ఎంపాక్స్ కేసులు రికార్డయ్యాయి. మార్చి 2024లో చివరి కేసు గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ తర్వాత దేశంలో ఎటువంటి ఎంపాక్స్ కేసులు కొత్తగా నమోదు కాలేదని తెలిపింది. మరోపక్క పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో నలుగురిలో ఈ వైరస్‌ను గుర్తించారు.

# వెలిగొండ ప్రాజెక్ట్ పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి,ఆగస్టు 20 వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం గురించి మాట్లాడే కనీసం అర్హత కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టును వెలుగొండ ప్రాజెక్టును అనార్థరైజ్డ్ ప్రాజెక్టు గా చూపించే ప్రయత్నం జగన్ మోహన్ రెడ్డి చేశారని అన్నారు. అయితే నాడు చంద్రబా బు నాయుడు, పార్టీ నేతలు అంతా దిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి ఆథరైజ్డ్ ప్రాజెక్టుగా గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించామని గుర్తు చేశారు. అధికారంలో ఉండి జగన్ రెడ్డి చేయాల్సిన పనిని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండి చేసింది. దీనికి జగన్ మోహన్ రెడ్డి నిజంగా సిగ్గుపడాలని విమర్శించారు.జగన్ మోహన్ రెడ్డికి స్వప్రయోజనాలు తప్ప.. రాష్ట్ర ప్రయోజనాలను అవసరం లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను జగన్ మోహన్ రెడ్డి తాకట్టుపెట్టారని విమర్శిం చారు.

**ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద లేదు..**

జగన్ మోహన్ రెడ్డికి ఇసుక దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణ మీద లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోతే అమర్చలేని అసమర్థుడు జగన్... అలాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడుతారా? అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే రాష్ట్రంలోని ప్రతీ ఒక్క సాగు నీటి ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు అని అంటారు అలాంటి వాటని జగన్ రెడ్డి తన హయా ంలో గాలికి వదిలేశాడని చెప్పారు. ఈ కారణం గానే ఏకంగా అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని, రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలి అనే ఆలోచనలు జగన్ మోహన్ రెడ్డికి ఎలాగూ రావు. ఇలాంటి సమయంలో కనీసం కొద్ది రోజుల పాటు ఏం మాట్లాడకుండా ఉంటే జగన్ రెడ్డికి చాలా మంచిది అని హితవు పలికారు.

# లోకోమోటివ్‌లలో ఏఐ సీసీటీవీ కెమెరాలు.. రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ వెల్లడి



ప్రయాగ్‌రాజ్: దేశంలో పెరుగుతోన్న రైలు ప్రమాదాలను నియంత్రించేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని లోకోమోటివ్‌లు (రైలు ఇంజిన్‌లు), ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో ఏఐ టెక్నాలజీతో కూడిన సీసీటీవీ కెమెరాలను అమర్చనున్నట్లు రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్, సీఈవో జయవర్మ సిన్హా వెల్లడించారు.ఏవైనా అసాధారణ పరిస్థితులను గుర్తించడంలో ఈ కెమెరాలు ఉపకరిస్తాయని ఆమె పేర్కొన్నారు. కుంభమేళాకు రైల్వేశాఖ సన్నద్ధతపై పలు రైల్వే డివిజన్ల జనరల్ మేనేజర్లతో ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ భద్రతపై జయవర్మ సిన్హా మాట్లాడారు. కుంభమేళా సమయంలో సంఘ విద్రోహశక్తులు ట్రాక్‌లను ధ్వంసం చేయకుండా చూసేందుకు భద్రతా ఏజెన్సీలు ట్రాక్‌లను నిరంతరం పర్యవేక్షిస్తాయని తెలిపారు. రాబోయే కుంభమేళా కోసం సన్నాహాలను సమీక్షించిన ఆమె.. 2019లో కుంభమేళాకు దాదాపు 530 ప్రత్యేక రైళ్లను నడిపినట్లు తెలిపారు. 2025లో జరగనున్న ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు దాదాపు 900 ప్రత్యేక రైళ్లు నడిపే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఈ కుంభమేళాకు 30 కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో రద్దీని నియంత్రించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌గా ఎంపిక చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఆమె.. కుంభమేళాకు ముందే ఈ భవనం ఒకవైపు పూర్తవుతుందన్నారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్లలో మొత్తం స్టేషన్ సిద్ధమైపోతుందని తెలిపారు.

# మాజీ మంత్రి బాలినేని రీ కౌంటింగ్ పిటిషన్.. విచారణ వాయిదా



అమరావతి: ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి, ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని 12 ఈవీఎంల్లో ఓట్లను రీ కౌంటింగ్ చేయాలని వైకాపా నేత బాలినేని శ్రీనివాసరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని బాలినేని తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈవీఎంలో పోలైన ఓట్లను వీవీప్యాట్ స్లిప్‌లతో సరిపోల్చాలని పిటిషనర్ తరఫు న్యాయవాదులు కోరారు. మాక్ పోలింగ్ చేస్తున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

# 'లేటరల్ ఎంట్రీ'పై కేంద్రం వెనక్కి.. రాహుల్ రియాక్షన్ ఇదే..!



దిల్లీ: లేటరల్ ఎంట్రీ విధానంపై కేంద్రం వెనక్కి తగ్గింది. ఈ పద్ధతి ద్వారా ప్రభుత్వంలో పలు శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఇచ్చిన ప్రకటనను రద్దు చేయాలంటూ యూపీఎస్సీ కి కేంద్రం లేఖ రాయడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు.రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ల వ్యవస్థను కాంగ్రెస్ పరిరక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు."రాజ్యాంగాన్ని, రిజర్వేషన్ వ్యవస్థను అన్నివిధాలా పరిరక్షిస్తాం. లేటరల్ ఎంట్రీ వంటి భాజపా కుయత్నాలను అడ్డుకుంటాం. మళ్లీ చెబుతున్నా.. 50% రిజర్వేషన్ పరిమితిని తొలగించడం ద్వారా కుల గణన ఆధారంగా మేం సామాజిక న్యాయాన్ని అందిస్తాం" అని రాహుల్ పేర్కొన్నారు.ఆగస్టు 17న యూపీఎస్సీ 45 సంయుక్త కార్యదర్శులు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీలను ప్రభుత్వంలోని పలు శాఖల్లో నిపుణుల పేరిట (ప్రైవేటు రంగానికి చెందినవారితో పాటు) లేటరల్ ఎంట్రీ విధానం ద్వారా భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ విధానం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని రాహుల్ ఆరోపించారు. ఉన్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడం లేదని.. దీన్ని మెరుగుపరిచే బదులు.. లేటరల్ ఎంట్రీ ద్వారా వారిని ఆ పదవులకు దూరం చేస్తున్నారని ఇటీవల పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు పలు విపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# విజయనగరం నుంచి దిల్లీ గంజాయి రవాణా.. ముఠా అరెస్టు



విజయనగరం: ఏడాది కాలంగా విజయనగరం నుంచి దిల్లీకి గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. విజయనగరం జిల్లా ధర్మపురి ప్రాంతంలోని వసంత విహార్ విల్లాలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్‌తో పాటు దిల్లీకి చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.వీరంతా సంవత్సర కాలంగా దిల్లీకి గంజాయి సరఫరా చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.మేరఠ్‌కు చెందిన మహ్మద్ వసీం అరకులోయలోని విశ్వనాథం నుంచి గంజాయి కొనుగోలు చేసి.. అలాం ఖుర్షీద్ ద్వారా దిల్లీకి రవాణా చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ముఠాలో ప్రధాన నిందితుడు కబీర్.. దిల్లీ నుంచి లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో మరో ఐదుగురి పాత్ర ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ముగ్గురు నిందితులూ ఎవరికీ అనుమానం రాకుండా విజయనగరంలో వేర్వేరు ప్రాంతాల్లో ఇళ్లను అద్దెకు తీసుకొని.. గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు వకుల్ తెలిపారు. వారి నుంచి 22 కిలోల గంజాయితోపాటు.. రవాణాకు వినియోగిస్తున్న వస్తువులు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఎడిటోరియల్

## లంకలో ఎన్నికల సందడి

చాన్నాళ్లుగా అందరూ ఎదురుచూస్తున్న శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడింది. వచ్చే నెల 21న జరగబోతున్న ఎన్నికల్లో 39 మంది అభ్యర్థులు ఖరారయ్యారు.శ్రీలంక దివాలా తీసి ఎంతటి విపత్కర పరిస్థితులో చిక్కుకున్నదో అందరికీ తెలుసు. 2022లో అధ్యక్ష భవనంపై, పార్లమెంటుపై ప్రజానీకం దాడి చేయటంతో అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్స, ఆయన కుటుంబ పరివారం దేశం విడిచి పరారయ్యారు.అంతకు మూడేళ్ల ముందు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో గొటబయ, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానిగా ఆయన సోదరుడు మహిందా రాజపక్స తిరుగులేని మెజారిటీతో ఎన్నికయ్యారు. ఈమధ్య బంగ్లాదేశ్‌లో అచ్చం ఇలాంటి ఘటనలే జరిగి ప్రధాని షేక్ హసీనాకు పదవీభ్రష్టత్వం తప్పలేదు. రెండేళ్లనాటి శ్రీలంక పరిణామాలు చూశాకైనా ఆమె జాగ్రత్తగా అడుగులు వేసివుంటే ఇలా జరిగేది కాదు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్నవారు తమ గతాన్ని మాత్రమే కాదు... బంగ్లాదేశ్ వర్తమానాన్ని కూడా గమనంలోకి తీసుకోవాల్సివుంటుంది.ఏవో సాకులు చెప్పి ఎన్నికలు వాయిదా వేసే సంస్కృతి శ్రీలంకలో ఏనాటి నుంచో కొనసాగు తోంది. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ విక్రమసింఘే ప్రధానిగా ఉన్నప్పుడు 2017లో ప్రొవిన్షియల్ కౌన్సిళ్ల ఎన్నికలను వాయిదా వేశారు. అప్పటికి ఏడేళ్ల నుంచి ఇదే వరస. చిత్రమేమంటే 2022లో అంతగా జనాగ్రహం చవిచూశాక కూడా దేశంలో ఎన్నాళ్ల నుంచో మూలనపడివున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిధులు లేవన్న కారణంతో విక్రమసింఘే వాయిదా వేశారు.నిజానికి అధ్యక్ష ఎన్నికలు సైతం ఈ మాదిరే 'వాయిదా' తోవన పోతాయని చాలామంది అనుకున్నారు. వెంటనే ఎన్నికలు జరపాలంటూ వివిధ వర్గాలనుంచి నిరుడు డిమాండ్ వచ్చింది. కానీ దేశం ఇంకా ఆర్థికంగా కోలుకోలేదన్న కారణాన్ని చూపి వాయిదా వేశారు. మొత్తానికి ఎన్నికల కోలాహలం మొదలైంది.రెండున్నర దశాబ్దాల తర్వాత మొదటిసారిగా రాజపక్స కుటుంబం హవా లేకుండా ఎన్నికలు జరగబోతున్నాయి. తన కుటుంబం కోల్పోయిన పరువు ప్రతిష్ఠలను పునరుద్ధరించటమే ధ్యేయంగా మాజీ ప్రధాని మహిందా రాజపక్స తనయుడు 38యేళ్ల నామల్ రాజపక్స శ్రీలంక పొదుజన పెరమున(ఎస్ఎల్‌పీపీ) తరఫున పోటీ చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు రనిల్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అయిదు దశాబ్దాలు యునైటెడ్ నేషనల్ పార్టీ (యూఎన్‌పీ) నాయకుడిగావున్నా స్వతంత్రుడిగా నిలబడ్డారు.గతంలో యూఎన్‌పీని చీల్చి సమగి జన బల వేగయ (ఎస్‌జేబీ) పార్టీని స్థాపించి ప్రస్తుతం పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సజిత్ ప్రేమదాస కూడా అధ్యక్ష స్థానానికి పోటీపడుతున్నారు. అయితే ఇతరుల కన్నా వామపక్ష అనుకూల నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ (ఎన్‌పీపీ) అధినేత అనూర కుమార దిస్సానాయకే విజయావకాశాలు ఎక్కువని లంకలో ప్రధాన సర్వే సంస్థ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ పాలసీ (ఐహెచ్‌పీ) చెబుతోంది.అదే నిజమైతే దేశ రాజకీయాలు కొత్త మలుపు తిరగటం ఖాయం. మొదటి నుంచీ ఎస్ఎల్‌పీపీ, యూఎన్ పీలే ప్రధాన పక్షాలుగా పోటీపడుతున్నాయి. కానీ 2020 పార్లమెంటు ఎన్నికలకు ముందు సజిత్ ప్రేమదాస నిష్క్రమించాక ఆ పార్టీ దయనీయ స్థితిలో పడిపోయింది. ఆ ఎన్నికల్లో యూఎన్‌పీకి దక్కింది కేవలం ఒక్క స్థానం మాత్రమే.దశాబ్దాలుగా అనుసరించిన విధానాల వల్ల దేశం ఆర్థికంగా చాలా గడ్డు స్థితిలో పడిందన్నది వాస్తవం. ముఖ్యంగా రాజపక్స సోదరుల హయాంలో తమిళ టైగర్లను అణిచేయటానికి సాయం చేసిన దగ్గర్నుంచి చైనా పలుకుబడి విస్తరించింది. ఆ తర్వాత మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించే నెపంతో అది భారీయెత్తున అప్పులిచ్చింది. క్రికెట్ స్టేడియం, విమానాశ్రయం, హంబన్‌తోటా నౌకాశ్రయం వంటివన్నీ చైనా నిర్మాణరంగ నిపుణుల నేతృత్వంలో కళ్లు చెదిరే రీతిలో నిర్మించారు.కానీ వీటి బకాయిలు తీర్చడానికొచ్చేసరికి అంతా తారుమారైంది. చివరకు హంబన్‌తోటాలో అనుకున్న రీతిలో కార్యకలాపాలు పుంజుకోకపోవటంతో దాన్ని చైనాకే 99 యేళ్ల లీజుకు ఇవ్వాల్సివచ్చింది. దేశాన్ని చైనాకు తాకట్టు పెడుతున్నారని విపక్షాలు చేసిన ఆరోపణలన్నీ రాజపక్స సోదరులు తీసుకొచ్చిన మెజారిటీవాదం, దేశభద్రత వగైరా అంశాలతో కొట్టుకు పోయాయి. కానీ మూడేళ్లకే ప్రజలకు తత్వం బోధపడి తిరుగుబాటు చేశారు.2022లో దేశం దివాలా తీశాక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) దాదాపు 300 కోట్ల డాలర్ల రుణం ఇచ్చింది. అయితే ఆర్థిక రంగంలో పెనుమార్పులు తీసుకురావాలన్న షరతు విధించింది. వ్యవస్థాగత సర్దు బాట్ల పేరుతో ఆ ప్రక్రియ ప్రస్తుతం అమలవుతోంది కూడా. కనుక ఎన్నికల అనంతరం విజేత ఎవ రైనా ఈ ప్రక్రియను కొనసాగించాల్సిందే.ప్రస్తుత అభ్యర్థుల్లో ఎన్‌పీపీ అధినేత అనూర కుమార దిస్సానాయకే ఒక్కరే అవినీతి మరక అంటని నేత. కావడానికి వామపక్ష అనుకూల సంస్థే అయినా సింహళ జాతీయవాదాన్ని ప్రవచించే జనతా విముక్తి పెరుమున రాజకీయ విభాగమే ఎన్‌పీపీ. ఒకపక్క తన పూర్వపు ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని చూసే చైనా... మొదటి నుంచీ లంకకు అన్ని విధాలా తోడ్పడుతున్న భారత్ ఈ ఎన్నికల సరళిని జాగ్రత్తగా గమనిస్తున్నాయి.ఇప్పటికే బంగ్లాలో భారత్ అనుకూల నేత హసీనా పదవి కోల్పోయారు. ఇదే అదనుగా లంకలో మళ్లీ తన హవా కొనసాగించాలని చైనా చూస్తోంది. అయితే చైనా వల్లే అప్పుల ఊబిలో కూరుకుని నిండా మునిగిన లంకలో అదంత సులభం కాదు. ఏదేమైనా జనామోదంతో ఏర్పడే ప్రభుత్వం వల్లే శ్రీలంక ప్రస్తుత కష్టాలు తీరతాయి.

# పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 20 : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు తెలిపారు. స్థానిక బాపట్ల కలెక్టరేట్ లో పారిశ్రామిక అభివృద్ధి విధానము 2024-29, ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకత 2024-29 మరియు ఆహార శుద్ధి పరిశ్రమల విధానము 2024-29 రూపకల్పనకు వివిధ పరిశ్రమ వర్గాల నుంచి సలహాలు సూచనలు స్వీకరించి వాటిపై జాయింట్ కలెక్టర్ బి. సుబ్బారావు సమీక్షించారు. పరిశ్రమల ఏర్పాటుకు బాపట్ల జిల్లాలో లభ్యమయ్యే వనరులు, మినరల్స్ కానీ, ఆక్వా కల్చర్ కానీ, వరిపంట కాని, గ్రానైట్ ఖనిజాలు, రొయ్యల పెంపకం ఆధారంగా, గ్రానైట్ పరిశ్రమలు, రొయ్యలు మరియు చేపలు శుద్ధి చేయు పరిశ్రమలు, రైస్ మిల్స్, ఆటోమొబైల్ స్పేర్ పార్టులు, టూరిజం సేవారంగం పరిశ్రమల ఏర్పాటుకు బాపట్ల జిల్లా చాలా అనువైన ప్రాంతం అని తెలిపారు. ఈ సమీక్షలో రాయల్ మెరైన్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సి. విజయ కుమార్ మాట్లాడుతూ మెరైన్ పరిశ్రమల స్థాపించుటకు అనుమతులు పొందుటకు నిర్దేశించిన 40 అడుగుల రోడ్డు నిబంధన కొంత సడలించాలని అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు కరెంటు కోతలు లేకుండా చూడాలన్నారు. అంతే కాక పరిశ్రమలకు ప్రభుత్వం వారు ఇచ్చు విధ్యుత్ బిల్లు తిరిగి చెల్లింపు విధానము బదులుగా విద్యుత్ బిల్లు చెల్లించేటప్పుడే మినహాయింపు ఇవ్వాలన్నారు. ఎఫ్ఏపిఎస్ఐఏ తరఫున హాజరైన కె. సుబ్బారావు మాట్లాడుతూ ఈఓడిబి లో నిర్దేశించిన రిఫార్మ్స్ ను సరళతరం చేస్తూ, కొన్ని రకముల అనుమతులను అవసరం లేకుండా ఎత్తివేయాలని తెలిపారు. నిర్దేశిత గడువులోపు అనుమతులు మంజూరు చేయలేని పక్షంలో ఆమోదం ఇవ్వాలన్నారు. పరిశ్రమలకు రుణము మంజూరు చేయుటకు బ్యాంకు వారి నిబంధనలు కూడా సరళతరం చేయాలన్నారు. పరిశ్రమలకు టాక్స్ రిఫార్మ్స్ లో భాగంగా జీఎస్టీ ఫైలింగ్ కొరకు ప్రభుత్వం తరఫు నుండి దిశానిర్దేశం చేయాలన్నారు. విదేశాలకు ఎగుమతి చేయబడిన ఉత్పత్తులకు అక్కడ మార్కెటింగ్ చేసుకొనుటకు పప్రభుత్వం వారు సహాయము చేయాలన్నారు. చీరాల ఆటోనగర్ అసోసియేషన్ నుండి ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఎపిఐఐసి ద్వారా స్థలము కొనుగోలు చేసిన బిసి మహిళలకు కూడా ఎస్సీ / ఎస్ టి వారి లాగానే రాయితీ ఇవ్వాలన్నారు. పరిశ్రమదారులకు ఎపిఐఐసి ద్వారా స్థల కేటాయింపు త్వరితగతిన చేయాలన్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ నందు మౌలిక సదుపాయములు మెరుగు పరచాలన్నారు. ఎపిఐఐసి ద్వారా స్థల కేటాయింపులో 33 సం. లీజు నిబంధన తొలగించాలన్నారు. హేచరీ పరిశ్రమలకు డెడికేటెడ్ ఫీడర్ ఏర్పాటు చేసి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని హేచరీ అసోసియేషన్ వారు కోరారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుండి టి. శిరీష మాట్లాడుతూ రైస్ మిల్లులకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలన్నారు. అంతేకాక ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కొరకు ఈపిసిజి వారు రాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో వారి బ్రాంచులు ఏర్పాటు చేయాలన్నారు. మార్టూరు గ్రానైట్ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి ఇంటూరి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలకు ట్రూ అప్ చార్జీలు ఎత్తివేయాలన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పుడు ఓసి లకు కూడా ఎస్సీ / ఎస్టి వారికీ లాగ రాయితీలు కల్పించాలన్నారు. గ్రానైట్ పరిశ్రమలకు విద్యుత్ రాయితీ రూ. 2/- కు పెంచాలన్నారు. పరిశ్రమ స్థాపించి 7 సం. దాటిన వారికీ మరల కొత్త యంత్రాలు ఏర్పాటు చేస్తూ కొత్తగా రాయితీలు కల్పించాలన్నారు. పరిశ్రమలకు రాయితీలు సకాలంలో వచ్చేలా చూడాలన్నారు. అంతేకాక పారిశ్రామిక అభివృద్ధి పాలసీ రూపకల్పన కొరకు జిల్లా నలుమూలల నుండి గ్రానైట్ పరిశ్రమల అసోసియేషన్ వారు, ప్రాన్ హేచరీ అసోసియేషన్ వారు, రొయ్య, రొయ్య పిల్లల ప్రాసెసింగ్ యూనిట్ల వారు, ఆటోనగర్ అసోసియేషన్, రైస్ మిల్ అసోసియేషన్ వారు పాల్గొని తగిన సూచనలు తెలిపియున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వై. రామకృష్ణ కన్వీనర్ గ వ్యవహరించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. (3) రెవిన్యూ డివిజన్ అధికారులు, కమిషనర్, లీగల్ మెట్రాలజీ, అధ్యక్షుడు, జిల్లా రవాణా అధికారి, డిడి, భూగర్భ జలాలు, జిల్లా ఉద్యానవన అధికారి, నాబార్డ్, డిప్యూటీ కమిషనర్, వాణిజ్య పన్నుల శాఖ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వ్యక్తులతో అప్రమత్తంగా ఉండండి: క్రోసూరు సర్కిల్ సీఐ సురేష్



రాయల్ జర్నలిజం ( క్రోసూరు ) ఆగస్టు 20 : పట్టణ పరి సర ప్రాంతాలలో ఎవరైనా క్యావక్తులు అనుమానాస్ప దంగా సంచరిస్తే తమకు సమాచారం అందించాలని క్రోసూరు సర్కిల్ సీఐ సురేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా కని పిస్తూ పరిసరాలలో సంచరిస్తుంటే ప్రతి ఒక్కరు జాగ్రత లు తీసుకోవాలని చెప్పారు. బహుఅంతస్తులకు సిసి కెమె రాల నిఘా తో పాటు వాచ్ మెన్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తమ గ్రామంలో ప్రజలు ఏదైనాఊరికి వెళు తుంటే తప్పనిసరిగా పోలీసులకు సమాచారంఅందించి ఎల్ హెచ్ ఎం ఎస్ వ్యాప్ ను సద్వినియోగం చేసుకో వాలన్నారు. దీని ద్వారా సంబంధిత గృహాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచుతామన్నారు. ఒంట రిగా వెళ్తున్న వారిని బెదిరించి కొట్టి వారి వద్ద నుండి డబ్బులు,బంగారు అభరణాలు లకుంటున్న ఘటనలు అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయని ఇటువంటి సమయాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం తో పాటు అనుమానంగా కనిపిస్తేవెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రాత్రి సమయాలలో మహిళలు ఒంటరిగా తిరగవద్దు అని బంగారు ఆభరణా లు ధరించి తిరగ వద్దని కోరారు. ప్రధానంగా ఆన్లైన్ లావాదేవీలు చేసేవారు పలు జాగ్ర త్తలు తీసుకోవాలని ఎవరైనా కొత్త వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమని ఆధార్ కార్డు నెంబర్లు చెప్పమంటే చె ప్పవద్దు అన్నారు. సైబర్ నేరాల కారణంగా ఎందరో బా ధ్యతలు నష్టపోతున్నారని నష్టం జరిగిన వెంటనే పోలీసులు ఆశ్రయిస్తే నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుం టామన్నారు. పోలీసులు చెప్పే సూచనలు ప్రతి ఒక్కరూ పాటించి సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఒక్కొక్క మండలంలో ఒక్కోరోజు వాహనాల తనిఖీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ స్కూలును పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



రాయల్ జర్నలిజం ( చిలకలూరిపేట ) ఆగస్టు 20 : స్థానిక పురుషోత్తమపట్నంలోని ఎస్టీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్, హాస్టల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. టాయిలెట్స్ ఇబ్బంది ఉందని, అలానే బిల్డింగ్ పెచ్చులు ఊడిపడుతున్నాయని, వర్షం కురిసినపుడు నీరు కారుతుందని చెప్పడంతో ఎస్టీ ట్రైబల్ సెక్రెటరీ సంధ్యారాణికి ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# వృద్ధాశ్రమం ను తనిఖీ చేసిన పిచ్చాటూరు తహసీల్దార్



రాయల్ జర్నలిజం ( పిచ్చాటూరు ) ఆగస్టు 20 : పిచ్చాటూరు మండలం వృద్ధుల సంక్షేమ కేంద్రం ను తహసిల్దారు రమేష్ బాబు మంగళవారం తనిఖీ చేశారు.మొదట ఆశ్రమ రికార్డును పరిశీలించి, అనంతరం ఆశ్రమ గదులను, వంట గదులను పరిశీలించి ఆశ్రమ శుభ్రత పట్ల సంతృప్తి వెలిబుచ్చారు. ఆశ్రమ అధికారి త్యాగరాజు తో మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యం పట్ల, పరిశుభ్రత పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని అయనకు సూచించారు. ఆశ్రమ నిర్వహణ పట్ల సంతృప్తి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లు నాగభూషణం, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

# గలిజేరు గుల్ల వైద్యురాలు లక్ష్మీ జలంధరకు ఘన సత్కారం



రాయల్ జర్నలిజం ( బేస్తవారిపేట ) ఆగస్టు 20 : మండలంలోని గలిజేరు గుల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ జలంధరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. మారుమూల ప్రాంతంలో 24 గంటలు వైద్య సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని వారు చేసిన వైద్య సేవలకు గుర్తింపుగా ఉయ్యాల నరసింహారెడ్డి చిత్రపటం అందించడం జరిగిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బి.ఎన్.నారాయణరెడ్డి అన్నారు. సేవే పరమావిది గా పెట్టుకొని లెటర్ లక్ష్మీ జలంధర్ ఇదే ఊరిలో కుటుంబంతో ఉంటూ నిరంతరం రాత్రి పగలు తేడా లేకుండా పల్లెలకు వెళ్లి సేవలు అందిస్తున్నా డాక్టర్ను గుర్తించి సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ జలంధర్ మాట్లాడుతూ నేను ఈ సేవలు చేయడానికి దీని వెనుక మా స్టాఫ్ అందరి కృషి కూడా ఉందని ఆమె అన్నారు ఇక్కడ ఇంకా అభివృద్ధి చెందాలని చెందాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు నన్ను గుర్తించి సత్కరించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ సంఘసంస్కర్త బి.ఎన్.నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హబీబ్ ఖాన్ సపోటా చెట్టు అందించే డాక్టర్ చేతుల మీదుగా మొక్కలు నాటించారు ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్ర స్వామి డిగ్రీ కాలేజ్ యజమాని కెపి గురవయ్య ఎంపిహెచ్ ఈవో ఏ రామాంజనేయులు ఫార్మసిస్ట్ ఎల్ రాజ్యం స్టాఫ్ నర్స్ ఎస్కే కాసింబి ఎం ఎల్ హెచ్ పి స్వాతి లత పద్మజ మరియమ్మ మధుబాబు కాశీ విశ్వనాథం మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనా పై తప్పుడు ఆరోపణలు తగవు




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 20 : తప్పుడు ఆరోపణలతో బాపట్ల అభివృద్ధి ప్రదాత అయినటువంటి మాజీ శాసనసభ్యులు కోనా రఘుపతి పై విషపు రాతలు వ్రాయడం తగదని బాపట్ల నియోజకవర్గ వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం కొన్ని పత్రికల్లో మాజీ శాసనసభ్యులు కోనా రఘుపతి పై ప్రచురితం అయిన కథనానికి వైసిపి నేతలు అగ్గిలో గుగ్గిలం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసిపి నాయకులు జోగి రాజా మాట్లాడుతూ పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకం పచ్చగా కనిపించేటట్లు పచ్చ మేఇదియా కి కేవలం పచ్చ పార్టీ నే కనిపిస్తుందని ఆరోపించారు. జర్నలిజం విలువలను త్రుంగలో త్రొక్కుతూ వైసిపి నాయకులపై ఇష్టానుసారంగా తప్పుడు వ్రాతలు రాస్తూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు. కనీసం వివరణ అడగకుండా తెలిసిసి తెలియని మిడిమిడి జ్ఞానంతో ఇటువంటి వార్తలు ప్రచురించడం కేవలం పచ్చ మీడియా కే దక్కుతుందని ఆయన అన్నారు. 5 సంవత్సరాల తరువాత తిరిగి అధికారంలోకి వస్తామని, ఇపుడు అన్యాయాలు, అక్రమాలు చేస్తున్న వారు ఎట్టివారైనా వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. తప్పుడు పత్రాలు సృష్టించి తప్పుడు ఆరోపణలు ఆ మహిళ చేస్తే కనీసం వివరణ తీసుకొని వార్తలు రాయాలనే కనీస జ్ఞానం లేకుండా జర్నలిస్టులుగా చలామణి అవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇనాం భూములు, ఎస్టేట్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 20 : జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములు, ఎస్టేట్ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.సుబ్బా రావు ఆదేశించారు. బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలో ఈనాం భూముల సమస్యల పై ఆర్.డి.వో, తహసీల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సుబ్బారావు సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో నాలుగు ఈనాం ఎస్టేట్ గ్రామాలు, మూడు ఈనాం గ్రామాలు అపరిష్కృ తంగా వివిధ దశల్లో పెండిం గ్‌లో ఉన్నాయన్నారు. నాలుగు ఈనాం ఎస్టేట్ గ్రామాలు రైతు వారి గ్రామాలుగా మార్చడానికి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అవి మార్టూరు మండలంలో లక్కవరం, జంగమహేశ్వరపు రం, పర్చూరు మండలంలో ఎడుబాడు, సంతమాగులూరు మండలం లో గోపాపురం గ్రామాలు అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మూడు ఈనాం గ్రామాలు రైతు వారి గ్రామాలుగా మార్చడానికి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అవి పర్చూరు మండలం చెన్నుబోట్ల అగ్రహారం, సంతమాగులురు మండలం కొమ్మాలపాడు, బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామాలని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఈనాం భూ సమస్యల వల్ల ఇబ్బంది పడకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఆ భూముల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈనాం భూములకు సంబంధించిన దస్త్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాల న్నారు. కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ రవీందర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ లో గుర్రపు పుటేక్కలు పిచ్చి మొక్కలు వ్యర్థాలు ప్రొక్లైన్ తో పనులు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 20 : చెన్నూరు మండలంలోవరి సాగు కొరకు కేసి కెనాల్ కు అధికారులు నీరు వదిలిన సందర్భంగా కేసీ కెనాల్ లో గుర్రపు టెక్కలు. వ్యర్థాలు, పిచ్చి మొక్కలు ఉండడంతో రైతులు స్వచ్ఛందంగా కేసి కెనాల్ లో ఉన్న వ్యర్థాలను, పిచ్చి మొక్కలను మంగళవారం ప్రోక్లైన్ సహాయంతో తొలగించడం జరిగింది, కేసి కెనాల్ కింద మండలంలోని శివాలపల్లె నుండి, ఓబులంపల్లె, గుర్రంపాడు వరకు రైతులు వందలాది ఎకరాలలో వరి సాగు కు సన్నద్ధమయ్యారు. అయితే కేసీ కెనాల్ లో పిచ్చి మొక్కలతో, వ్యర్థాలతో కాలువ పూడిపోవడంతో దిగువకు నీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవగా రైతులు స్వచ్ఛందంగా తమ పొలాలకు నీళ్లు వెళ్లేందుకు వీలుగా కేసీ కెనాల్ లోని వ్యర్థాలను తొలగించడం జరిగింది. అలాగే కేసీ కెనాల్ లో కొంతమంది ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు సీసాలను వేయడం ద్వారా రైతులకు చాలా ఇబ్బందికరంగా ఏర్పడుతుందని, వరి పంట పొలాలలోకి వ్యర్థాలు చేరడం వల్ల తీవ్ర అసౌకర్యమే కాకుండా పంట పొలాలు దెబ్బతినడం జరుగుతుందని రైతులు తెలిపారు. అదేవిధంగా కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి మద్యం బాటిళ్లను పగులగొట్టి కాలువలలో వేయడం వల్ల అవి రైతుల పొలాల్లోకి వెళ్లి పొలంలోకి వెళ్లిన రైతులకు, రైతు కూలీలకు గుచ్చుకొని గాయాల పాలు అవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, దయవుంచి ఎవరు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను గాని, గాజు సీసాలను గాని కాలువలో వేయరాదని రైతులు కే సి కెనాల్ సిబ్బంది కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు



రాయల్ జర్నలిజం ( చీరాల ) ఆగస్టు 20 : చీరాల– వేటపాలెం బైపాస్ లో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలిక మృతి చెందగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వాడరేవులో ఉన్న సోదరికి రాఖీ కట్టి స్వగ్రామం చినగంజాం కు పల్సర్ బైక్ పై వెంకటేశ్వరరెడ్డి అనే రైతు భార్య లలిత, కుమార్తెలు రేణుక, నందినిలతో తిరిగి వెళుతుండగా ఒంగోలు వైపు నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో నందిని అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్సై వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ లాంఛనాలతో వీర జవాన్ కు అంత్యక్రియలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) ఆగస్టు 20 : మండల కేంద్రం కాకుమానుకు చెందిన ఆర్మీ జవాన్ నాగూర్ భాష ఆర్మీలో పనిచేస్తూ, తమ స్వగ్రామానికి వారం రోజులు క్రితం వచ్చారు. తమ సొంత పనుల కొరకై జిల్లా కేంద్రం గుంటూరులో పని ముగించుకుని తమ స్వగ్రామానికి తిరిగి వస్తుండగా, చేబ్రోలు గ్రామంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, తమ ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. దీనితో గుంటూరు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం నాగూర్ భాష మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం సాయంత్రానికి నాగూర్ భాష మృతదేహానికి పంచనామా జరిపి సాయంకాలానికి స్వగ్రామమైన కాకుమానుకు మృతదేహాన్ని తరలించారు, మృతుడు నాగూరు భాష అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. వీర జవాన్ నాగూర్ భాష కుటుంబ సభ్యులకు మండల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్త చేశారు.

# ప్రణాళిక బద్ధంగా వ్యూహాత్మకంగా చిత్తశుద్ధితో అధికారులంతా పనిచేయాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 20 : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా వ్యూహాత్మకంగా చిత్తశుద్ధితో అధికారులంతా పనిచేసే జిల్లాను అగ్రగామిలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సుబ్బారావు తెలిపారు. కలెక్టరేట్ లోనే కొత్త వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారులు డిఆర్డిఏ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు అన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పంచాయతీల్లో గ్రామ సభలను ప్రణాళిక బద్ధంగా సమర్ధవంతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిర్వహించకపోవడం వల్లనే త్రుటిలో వెనుకబడి పోతున్నామన్నారు .వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించు కొంటే సుస్థిరాభివృద్ధి సాధించగలమని ఆయన సూచించారు. ఈనెల 23వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగే గ్రామ సభ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్షించి చేపట్టాల్సిన కొత్త పనులను గుర్తించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు వారం రోజులు పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో చెత్త నిల్వ కేంద్రాలను అక్టోబర్ 2వ తేదీ నాటికి వాడుకులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీంతో పంచాయతీలకు అదనపు ఆదాయం రావడంతో పాటు గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఫ్రీ వన్ యాప్ ద్వారా జిల్లాలోని జనావాసాల మధ్య ఉన్న మురుగు కాలువలు, తాగునీటి ట్యాంకులు శుభ్రపరిచి, చెత్త కుప్పలు పూర్తిస్థాయిలో తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఓడిఎఫ్ సర్వే రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని పంచాయతీల్లో దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ వంటి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలో తీర్మానించుకోవడానికి గ్రామసభ ప్రధాన వేదిక చేయాలన్నారు. ఆయా గ్రామాలకు ఏ పనులు అవసరమో క్షేత్రస్థాయిలో మాట్లాడుకుని తీర్మానించు కోవాలన్నారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామసభలను అర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలను గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉపాధి హామీ పనులు కూలీలు రైతులకు ఉపయోగపడేలా ఉత్పాదకత పెంపొందించేలా ఉండాలని నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ప్రకారం పనులు నిబద్ధత తో ప్రణాళిక బద్ధంగా పూర్తి గా జరిగేలా చూడాల్సిన కర్తవ్యం అధికారులదే అన్నారు. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చట్టాలు పటిష్ట పరచాలి



రాయల్ జర్నలిజం ( యర్రగొండపాలెం ) ఆగష్టు 20 : యర్రగొండపాలెం లోని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోల్ కత్తాలో జరిగిన ట్రైనీ డాక్టర్ మౌమిత పై మానవ మృగాలు ఆమెపై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అటువంటి వారికి వెంటనే తగిన శిక్ష విధించాలని దేశంలో మహిళల కోసం అనేక చట్టాలు చేసినా కానీ ఏ ఒక్క చట్టం మహిళలకు పూర్తి రక్షణ కల్పించే విధంగా వాటిని అమలుపరచకపోవడం దోషులకు వెంటనే శిక్ష విధించకపోవడం ఇటువంటి సంఘటన జరగడానికి మరల అవకాశం ఇచ్చే విధంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు కేంద్ర ప్రభుత్వా%శీ% మరియు రాష్ట్రాలు మహిళల చట్టాలను కఠినంగా సపరేట్ కమిషన్ ద్వారా విచారించి దోషులకు కఠినంగా శిక్ష పడేలాగున వెంటనే అమలు పరచాలని ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిరసన తెలిపి యర్రగొండపాలెం డిప్యూటీ తాసిల్దార్ ఉప్పలపాటి విజయభాస్కర్ కు అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్ కృపాదానం , గౌరవ సలహాదారులు సర్దార్, ప్రకాష్, వెంకట్ నాయుడు, కార్యదర్శి షేక్ రియాజ్ సహాయ కార్యదర్శి శేఖర్, బొర్రా రెడ్డి కోశాధికారి పొట్టి రవికుమార్ సభ్యులు నాసరయ్య షమీవుల్లా, ప్రెస్ క్లబ్ మీడియా ఇంచార్జ్ ఉప్పలపాటి రమేష్ లు పాల్గొన్నారు.

# ఆక్రమణలో ఉన్న అసైన్మెంట్ భూములు, అక్రమ వెంచర్లపై చర్యలు చేపట్టాలి



రాయల్ జర్నలిజం ( కనిగిరి ) ఆగస్టు 20 : కనిగిరి నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన అసైన్మెంట్ భూములు, అక్రమ వెంచర్లపై చర్యలు చేపట్టాలని సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్ కు కోరారు. కొందరు ప్రభుత్వ భూములను ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి ప్రజలకు లక్షల్లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మరికొందరైతే పేదలకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి వ్యవసాయతర భూములుగా మార్చుకొని స్థిరాస్తి వ్యాపారులు ఏదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను అక్రమ వెంచర్లను అధికారులు స్వాధీనం చేసుకొని ఇల్లు లేని పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, షేక్ ఖాసిం వలి, బండి తీరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

## గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రాయల్ జర్నలిజం ( గన్నవరం ) ఆగస్టు 20 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు తనను శాసనసభ్యునిగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం విజయవాడ రోడ్డు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా వేదపండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి గన్నవరం ఎం.ఎల్.ఎ. యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలనుద్దేశించి యార్లగడ్డ మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా గన్నవరం సూపర్ సిక్స్ లో భాగంగా మల్లవల్లి, వీరపనేనిగూడెం పారిశ్రామికవాడల అభివృద్ధికి పలు దఫాలుగా పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి మల్లవల్లిలో అశోక్ లేలాండ్ కంపెనీని తిరిగి పునఃప్రారంభించటానికి కృషి చేస్తున్నానని, నియోజకవర్గంలో 15వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించటానికి, పోలవరం కుడికాలువ 137వ కి.మీ. బండారుగూడెం నుండి ఏలూరు కాలువకు గోదావరి జలాలను తీసుకువచ్చే అనుసంధాన పథకాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వంలో 15కోట్లుతో ఇచ్చిన ఎస్టిమేషన్ 32 కోట్లకు ప్రస్తుత రేట్ల ప్రకారం రేట్లు పెంచి త్వరలోనే టెండర్లు పిలవటానికి కృషి చేస్తున్నానని, పోలవరం కుడికాలువ నుంచి గన్నవరం మండలంలోని బ్రహ్మలింగయ్య చెరువుకు గోదావరి జలాలను తీసుకువెళ్ళి రిజర్వాయరుగా మార్చటానికి ఇప్పటికే అధికారులతో చర్చించానని, రామవరప్పాడు దగ్గర ఏలూరు కాలువకు అవసరమైన చోట్ల కొత్తగా వంతెనలు ఏర్పాటు చేయటానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. నూతన కార్యాలయంలో సిబ్బంది అన్ని రోజులు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని,వారానికి రెండు రోజులు తాను కూడా



అందుబాటులో ఉంటానని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.నూతన కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన బి.జె.పి. జెండాను చిగురుపాటి కుమారస్వామి, తెలుగుదేశం జెండాను యార్లగడ్డ వెంకట్రావు, జనసేన జెండాను బండ్రెడ్డి రవి కార్యకర్తల హర్షధ్వానాల మధ్యన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, నియోజకవర్గ బి.జె.పి. నాయకులు డాక్టర్ ఫణి,నాదెండ్ల మోహన్,జనసేన నాయకులు బండ్రెడ్డి రవి, చిమటా రవివర్మ, రాష్ట్ర టి.డి.పి. నాయకులు బచ్చుల బోసు,ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయికళ్యాణి, గూడవల్లి నరసింహారావు, గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు,కోనేరు నాని,వేగిరెడ్డి పాపారావు, జిల్లా టి.డి.పి. నాయకులు గుజ్జర్లపూడి బాబూరావు, మేడేపల్లి రమ, మొవ్వ వెంకటేశ్వరరావు, జూపూడి సురేష్, గూడపాటి తులసీమోహన్, గన్నవరం, విజయవాడ రూరల్, ఉంగుటూరు, బాపులపాడు మండల టి.డి.పి. అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, గొడ్డళ్ళ చినరామారావు, ఆరుమళ్ళ వెంకటకృష్ణారెడ్డి, దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు బొడ్డపాటి రవికుమార్, కోనేరు సందీప్, ఆళ్ళ హనోక్, పుట్టా సురేష్, నియోజకవర్గవ్యాప్తంగా తెలుగు మహిళ, తెలుగు రైతు, తెలుగు యువత, తెలుగుదేశం, జనసేన, బి.జె.పి. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ ద్వారా ట్రయల్ రన్ పరీక్ష నిర్వహణ



రాయల్ జర్నలిజం ( కోమరోలు ) ఆగస్టు 20 : కొమరోలు మండలం రాజుపాలెం కేజిబివి జూనియర్ కళాశాలలోఈ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థిని లకు సిబిఎస్ఈ సిలబస్ తో విద్యా బోధన చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజ సులోచన తెలిపారు. ఈ విద్యార్థినులకు గత సంవత్సరం 9వ తరగతిలో కూడా సిబిఎస్ఈ సిలబస్ ను ప్రవేశ పెట్టినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ట్యాబ్ బెస్డ్ అసెస్మెంట్ ద్వారా ట్రయల్ రన్ పరీక్షలు నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ పరీక్షలను ఎం ఈ వో బొర్రా వేంకట రత్నం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారనీ ఆమె తెలిపారు.త్వరలో ఈ విద్యార్థులకు ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ బేస్ లైన్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు.ప్రకాశం జిల్లాలోని 63 పాఠశాలల్లో ప్రభుత్వం సి బి ఎస్ ఈ విద్యను ప్రవేశ పెట్టిందని వీటిలో దాదాపు అన్ని కేజిబివి జూనియర్ కళాశాలల్లో సిబిఎస్ఈ బేస్ లైన్ టెస్ట్ త్వరలో నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ రాజ సులోచన తెలిపారు.

# కుమారుడు జ్ఞాపకార్థం సేవ చేయడం అభినందనీయం




రాయల్ జర్నలిజం ( కనిగిరి ) : కుమారుడు జ్ఞాపకార్థం సేవ చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ సేవ చేయడం అలవాటు చేసుకోవాలని పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అన్నారు. ఒగ్గినబోయిన మదన్ కుమార్ యాదవ్ జ్ఞాపకార్థము వారి తల్లిదండ్రులు మల్లికార్జున, రవణమ్మ, వారి కుటుంబ సభ్యులు లు కనిగిరి పట్టణంలోని ఎస్ కె ఆర్ మానసిక పాఠశాల నందు ఆదివారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అకాలంగా మా కుమారుడు మాకు దూరమైనప్పటికీ మా బాబు జ్ఞాపకార్థం ఈ పాఠశాలలో సేవ చేయటం మాకు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అలాగే బాలల మనోవికాసం కొరకు ఆటవస్తులు కొనుగోలు నిమిత్తం వెయ్యి రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మదనమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# తిరివీధి వారి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దారపనేని దంపతులు



రాయల్ జర్నలిజం ( కనిగిరి ) ఆగస్టు 20 : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో తిరివీధి రమణయ్య ధర్మపత్ని నవ్య దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మ దంపతులు పాల్గొని రమణయ్య, నవ్యా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు విరవు కుమారస్వామి వేద మంత్రాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని కనుల వేడుకగా నిర్వహించారు. గోగినేని వెంకటేశ్వర్లు, రమణమ్మ దంపతులు, ఏలూరి విజయ చంద్రబాబు, సావిత్రి దంపతులు, పచ్చావా వెంగయ్య, డాక్టర్ తిరి వీధి చెన్న కృష్ణయ్య, డాక్టర్ రమాదేవి దంపతులు, తిరి వీధి గోపాల్ దంపతులు, గడ్డం రాజేంద్ర అండ్ బ్రదర్స్, తిరివీధి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, నూతంగి వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతి



రాయల్ జర్నలిజం ( పొన్నూరు ) ఆగస్టు 20 : మామిళ్ళపల్లి అడ్డరోడ్డు వంతెన ప్రక్కన సోమవారం గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని పొన్నూరు రూరల్ పోలీసులు కనుగొన్నారు. ఎత్తు సుమారు 4. 5, నల్ల జాకెట్టు, మెడలో పసుపు తాడు, పసుపు లంగా ధరించి మృతదేహం సగభాగం కుళ్ళిపోయిందని రూరల్ పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ కోటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# తల్లి బిడ్డల మృతికి కారణమైన సచివాలయ ఉద్యోగి జ్యోతిని అరెస్టు చేయండి

## జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన మృతురాలి బంధువులు

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 20 : రాయచోటి పట్టణం కొత్తపేట వీధిలో కాపురం ఉండిన రమాదేవి(34) ఆమె ఇద్దరు పిల్లలు తో సహా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడానికి కారణమైన అదే వీధిలో ఉన్న గున్నికుంట్ల సచివాలయ ఉద్యోగి జ్యోతి పై కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని మృతురాలు రమాదేవి సోదరుడైన నారాయణ ఆమె బంధువులు కలిసి అన్నమయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తల్లి బిడ్డలు మృతి చెందిన వీధిలోనే ఉన్న జ్యోతి అనే సచివాలయ ఉద్యోగి గున్నికుంట్లలో పనిచేస్తున్నది. రమాదేవి భర్త ప్రస్తుతం కువైట్ లో ఉన్నాడు అతను కువైట్ కి వెళ్లక ముందు జ్యోతి అనే మహిళ వివాహేతర సంబంధం కొనసాగించేదని ఆ చను వుతో మృతురాలు రమాదేవి భర్తతో సన్నిహితంగా మెలిగి వివాహేతర సంబంధాన్ని కొనసాగించేది. వృత్తిరీత్యా టైలర్ గా ఉండే మృతురాలు రమాదేవి వద్దకు వచ్చి బట్టలు కుట్టించుకోవడం లాంటి పనులతో ఆమెతో కూడా కలిసిమెలిసి జ్యోతి ఉండేది జ్యోతి భర్త శ్రీనివాస సూపర్ మార్కెట్ నిర్వహిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవాడు దీనితో మృతురాలి భర్త కువైట్ కి వెళ్ళిన తర్వాత జ్యోతి భర్త మృతురాలతో సన్నిహితంగా ఉంటూ ఆమె దగ్గర నుండి లక్షలాది రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. మృతురాలి భర్త కూడా ఆమెపై అనుమానం పెంచుకొని మృతురాలు నివాసం ఉన్న ఇంటిలో ప్రతి రూములో కూడా సీసీ కెమెరాలు బిగించి సీసీ కెమెరాలు తన సెల్ఫోన్ కు కనెక్ట్ చేసుకుని కువైట్ లో ఉన్నా కూడా రాయచోటిలో ఉన్న ఇంట్లో ఏం జరిగేది కూడా చూసుకుంటూ ఉండేవాడు సీసీ కెమెరాలు ఎదుట మృతురాలు 10 నిమిషాలు లేకపోయినప్పటికీ ఆమెపై జ్యోతి ద్వారా విచారణ జరిపి మృతిరాలను సతాయించేవాడు జ్యోతి కూడా తన భర్తతో వివాహేతర సంబంధం మృతురాలికి ఉందంటూ నిత్యము వేధిస్తూ ఉండేది మృతురాలు భర్త కువైట్ నుండి రాయచోటికి రాబోతున్నాడని తెలుసుకున్న మృతురాలు రమాదేవి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని జ్యోతి భర్తను ఇంటికి వెళ్లి మూడు రోజుల క్రితం డిమాండ్ చేసింది ముందుగానే తన భర్తతో సంబంధం ఉందని అనుమానంతో ఊగిపోతున్న జ్యోతి దీనితో రెచ్చిపోయిన జ్యోతి గత శనివారం రాత్రి పదిన్నర గంటలకు మృతురాలి ఇంటి వద్దకు వచ్చి పెద్దగా రభస చేసింది జ్యోతి అరుపులకు భయపడిపోయిన రమాదేవి ఆమె పిల్లలు లోపల గడియ పెట్టుకొని ఇంట్లో ఉండిపోయారు జ్యోతి ఇనుప రాడ్డు తీసుకొచ్చి ఇల్లు వాకిలి తీస్తావా లేదా అంటూ గేటును తలుపులు గట్టిగా కొట్టింది అయితే తీవ్ర అవమానానికి గురైన మృతురాలు ఇంటి ఎదుటనే జ్యోతి రాత్రంతా కూడా నానా రభస చేసింది ఇదంతా కూడా సీసీ కెమెరాలు రికార్డు అయినప్పటికీ రాయచోటి పోలీసులు ఇంతవరకు బయట పెట్టలేదు తర్వాత మృతురాల మృతురాల నుండి కొన్ని మెసేజ్లు మాకు ఒకేసారి ఇద్దరుకు ముగ్గురికి వచ్చాయి రమాదేవి పంపించిన మెసేజ్లు పై మాకు అనుమానం ఉంది. ఇదిలా ఉండగా మృతురాలు ఆమె బిడ్డలతో సహా గ్యాస్ లీక్ చేసుకుని రూమ్లో చనిపోయిందని రాయచోటి పోలీసులు చెప్తున్నారు ఈమె ముహూర్త పై మాకు చాలా అనుమానాలు ఉన్నాయి ఈమె మృతికి జ్యోతినే కారణమని మేము చెబుతున్నాము రమాదేవి గ్యాస్ లీక్ చేసుకుని చనిపోయింది అనడానికి ఆధారాలు తక్కువగా ఉన్నాయి ఆమె నిజంగా గ్యాస్ లీక్ చేసుకుని చనిపోయి ఉంటే ఆమె మృతదేహం పక్కనే పడి ఉన్న ప్లాస్టిక్ బాటల్ కాల్ లేదు బెడ్డు కూడా కాలలేదు కాలిపోకుండా మిగిలిన ప్లాస్టిక్ బాటిల్ పెట్రోల్ వాసన వస్తోంది రూమ్ లోని గోడలు మంచివారలేదు గ్యాస్ లీక్ చేసినట్లు చెబుతున్న సిలిండర్ పై కూడా మసి మరకలు లేవు ఆత్మహత్య చేసుకున్నది నిజమైతే సెకండ్లలోపే పక్కింటి వారు అక్కడికి చేరుకున్నారని అప్పటికే ముగ్గురిలో ఒక్కరికి కూడా ప్రాణం లేదు దీనిని బట్టి ముందుగానే వారి ప్రాణాలు తీసిన తర్వాత పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు అని అనుమానం మాకు ఉన్నది ఆరోజు రాత్రి ఏమి జరిగిందో సీసీ కెమెరాలు పూర్తిగా ఉంటుంది తక్షణ విడుదల చేయాలని ఈ సంఘటనకు పూర్తిగా జ్యోతి ఆమె అనుచరులు బాధ్యులని అరెస్టు చేసి తమరు స్వయంగా ఈ కేసును విచారించాలని ఎస్పీ కి ఇచ్చిన ఫిర్యాదులో నారాయణ పేర్కొన్నారు.



# దసరా ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే



రాయల్ జర్నలిజం ( కావలి ) ఆగస్టు 20 : స్థానిక 32వ వార్డులోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ లో జరుగు దసరా ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్స్ ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అక్టోబర్ 3వ తేదీ నుండి అక్టోబర్ 12వ తేదీ వరకు 10 రోజుల పాటు దసరా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# హత్యాచార దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి



రాయల్ జర్నలిజం ( నెల్లూరు ) ఆగస్టు 20 : కలకత్తా మహిళా వైద్యురాలిపై జరిగిన అమానుష ఘటనకు నిరసనగా నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సంధ్బంగా అసోసియేషన్ నేషనల్ కన్వీనర్ ఏ. జయప్రకాష్ మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన డాక్టర్ హత్యాచార ఘటన ప్రపంచంలో మన దేశ పరువు ప్రతిష్టలను మంట కలిపిందన్నారు.


# సిఐ చొరవతో బస్ షెల్టర్, ఆటో స్టాండ్ ఏర్పాటు

## చెన్నూరు కొత్త రోడ్డుపై త్వరలో సూచిక బోర్డులు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 20 : చెన్నూరు కొత్త రోడ్డుపై అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు సీఐ పురుషోత్తం రాజు చర్యలు తీసుకున్నారు ఇందులో భాగంగా చెన్నూరు కొత్త రోడ్డు పైన రోడ్డుకు ఇరువైపులా ఉన్న అడ్డంకులను ఆయన తొలగించడం జరిగింది. అదేవిధంగా ప్రోక్లైన్తో రోడ్డుకు ఇరువైపులా చదును చేయించి ఆటో స్టాండ్ ను రోడ్డుపైన లేకుండా పక్కన నిలుపుకునేందుకు ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ ట్రాఫిక్కు సమస్యను గురించి ఆయన కడప ఆర్టీసీ డిఎం జనార్ధన్ కు తెలియజేయగా ఆయన మంగళవారం చెన్నూరు కొత్త రోడ్డును పరిశీలించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా బస్సులు ఎక్కడ నిలపాలి, అలాగే ఆటోలు ఏ ప్రక్కన ఉండాలి వంటి వాటిపై చర్చించడం జరిగింది. అయితే సీఐ పురుషోత్తం రాజు అంతకుమునుపే ఆటోలకు సంబంధించి స్టాండును ఏర్పాటు చేయించడం జరిగింది. అందుకోసం ప్రోక్లైన్లతో ఆ ప్రాంతంలో మట్టి తోలించి అక్కడ శుభ్రం చేయించడం జరిగింది. దీంతో చెన్నూరు వాసులు సీఐ తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి కొత్త రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అటు వాహనదారులు, ఇటు బాటసారు లకే కాకుండా స్థానిక ప్రజలకు ఉన్నటువంటి ఈ సమస్యను ఆయన వచ్చి రాగానే పరిష్కరించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా త్వరలోనే బస్సు ఎక్కడ నిలపాలి ప్రయాణికులు ఎక్కడ నిలబడాలి వంటి వాటిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ చెన్నూరు కొత్త రోడ్డుపై ఉన్నటువంటి ట్రాఫిక్ ఇబ్బందుల నుండి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే జాతీయ రహదారుల అధికారులు చొరవ తీసుకొని కొత్త రోడ్డుపై ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు భావిస్తున్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ లోని రాగి వైరు చోరీ



రాయల్ జర్నలిజం ( కంభం ) ఆగస్టు 20 : పెద్ద నల్ల కాలువ గ్రామ సమీపంలోని సుగుణ అనే మహిళకు చెందిన పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం చోరీకి పాల్పడ్డారు. పొలంలోని ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న రాగి వైరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అలానే మోటార్ కు సంబంధించిన విద్యుత్ వైర్లను కూడా గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. రైతు సుగుణ చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

# భారత్ బందును విజయవంతం చేయండి

- వర్గీకరణ చేయటం అన్యాయం
- తక్షణమే వర్గీకరణ అంశాన్ని ఆపాలి: మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్ట్ 20 : ఎస్సి వర్గీకారణపై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ బుధవారం జరగబోయే భారత్ బందుకు ప్రతిఒక్కరూ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని మండలమాల మహానాడు మండల అధ్యక్షులు టి కృష్ణప్ప మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. మాలమహానాడు నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. బంద్ పాటించాలని విద్యా,వ్యాపార, రవాణా,బ్యాంకు తదితర సంస్థలను కోరారు. అనంతరం పోలీస్ లకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్నా మాలమహానాడు అధ్యక్షులు టి కృష్ణప్ప,శివశంకర, రామాంజులు,జయరాజ్, నారాయణస్వామి, బాలాజీ, మెకానిక్ వెంకటేష్,శేషాద్రి, నరసింహు, రమణ,చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# భూములపై కమిటీ సభ్యులతో సమావేశం



రాయల్ జర్నలిజం ( నరసరావుపేట ) ఆగస్టు 20 : ఈనెల 21 నుంచి లింగంగుంట్ల భూములు సర్వేకు సంబంధించిన పనులు ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ సంబంధిత అధికారులు ఆదేశించారు. మంగళవారం పుష్పగిరి మఠం లింగంగుంట్ల అగ్రహారం భూముల విషయమై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎండోమెంట్, రైతుల సమన్వయంతో సర్వే శాఖ ద్వారా భూ వర్గీకరణను సరిచూసారు. రేపటి నుంచి సర్వేకి సంబంధించిన పనులు మొదలు పెట్టనున్నారని తెలిపారు.

# శ్రీశైలం జలాశయం వరద నీటితో పెన్నా నది జలకళ



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 20 : పెన్నా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో పాటు శ్రీశైలం జలాశయం వరద నీరు తోడవడంతో కుందు నది ద్వారా వస్తున్న వరద నీరు చెన్నూరు వద్ద జలకళ సంతరించుకుంది. మంగళవారం పెన్నా నదిలో 13 వేల 100 క్యూసెక్కులు వరద నీరు దిగువనున్న సోమశిల జలాశయంలోకి పరుగులు పెడుతున్నది. సోమవారం పెన్నా నది ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురవడంతో వర్షపు నీరు కూడా చేరుతున్నది. ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద కేసీ కెనాల్ అధికారులు కడప చెన్నూరు కాలువలకు 150 క్యూసెక్కుల నీరు సాగునీటికి వదులుతున్నారు. గత 20 రోజులుగా శ్రీశైలం జలాశయం నుంచి కుందూ నది ద్వారా పెన్నా నదిలో కి చేరడంతో పెన్నా నది ద్వారా సోమశిల జలాశయంలోకి భారీగా నీరు చేరుతున్నది. ప్రతిరోజు ఒక్క టీఎంసీ చొప్పున నీరు సోమశిల జలాశయంలోకి చేరుతున్నట్లు అధికారులు లెక్కలేస్తున్నారు. పెన్నా నదిపై నిర్మించిన ఆదినిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద కేసీ కెనాల్ అధికారులు. చెన్నూరు పెన్నా నది వద్ద సెంట్రల్ వాటర్ కమిషనర్ సిబ్బంది నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు.

# కేశఖండనశాలను ప్రారంభించిన ఈవో



రాయల్ జర్నలిజం ( అధంకి ) ఆగస్టు 20 : సింగరకొండ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు మంగళవారం రాత్రి దాతలు నర్రా విజయభాస్కరరావు సహకారంతో 17 లక్షలతో నిర్మించిన కేశఖండన శాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుభద్ర పాల్గొని కేశఖండనశాలను దాతలతో కలిసి ప్రారంభించారు. భక్తుల సౌకర్యం కోసం కేశఖండనశాలకు దాతలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ఈవో సభద్ర చెప్పారు.

# మంగళగిరిలో ఆధునిక పద్ధతుల ద్వారా దోమల నియంత్రణ



రాయల్ జర్నలిజం ( మంగళగిరి ) ఆగస్టు 20 : తాడేపల్లి నగరపాలక సంస్థ దోమల వృద్ధిని నియంత్రించడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ అధికారులు ఈ మేరకు మంగళవారం నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారి చేశారు. నగరంలోని రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహాలు, నులకపేట ప్రాంతాల్లో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో వెక్టోబాక్ బయోలాజికల్ ఇన్సెక్టిసైడ్ మందును పిచికారీ చేశారు.

# మర్యాదపూర్వకంగా సిఐ ని కలిసిన మాజీ అటవీశాఖ డైరెక్టర్, శ్రీలక్ష్మి



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 20 : చెన్నూరుమండలంలోని రామనపల్లెకు చెందిన మాజీ అటవీ శాఖ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు రామన శ్రీలక్ష్మి దంపతులు, రామనపల్లె ఉపసర్పంచ్ పుత్తా వేణుగోపాల్ రెడ్డి సోదరులు మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ పురుషోత్తం రాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రామనశ్రీలక్ష్మి ,పుత్తా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, సీఐ పురుషోత్తం రాజు గతంలో చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఉన్నప్పుడు శాంతిభద్రతాలు, అలాగే అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చాలా కట్టుతిట్టంగా ఆయన విధులు నిర్వహించడంతో పాటు చెన్నూరు మండల ప్రజలకు ఆయన సుపరిచితులుగా ఉండేవారని తెలిపారు. మళ్లీ ఆయన చెన్నూరు పోలీస్ స్టేషన్ కు సిఐ గా రావడం చాలా సంతోషకరమని, మండలంలో శాంతిభద్రతల తో పాటు ప్రజలందరూ కూడా సంతోషాలతో ఉంటారని వారు తెలియజేశారు, అలాగే టిడిపి నాయకులు తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, (బుజ్జన్న). అల్లాడు రాజశేఖర్ రెడ్డి, టిడిపి బీసీ నాయకులు వేల్పుల సుబ్రహ్మణ్యం, బడిగింజల మురళి, ఐ టి డి పి చాంపియన్ రామాల మణికంఠ లు మర్యాదపూర్వకంగా కలిసి సిఐ పురుషోత్తం రాజు కు శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ఆయనను సన్మానించారు.

# చీరాల ఆర్టీవో ఆఫీసులో రెడ్ టేపిజం




రాయల్ జర్నలిజం ( చీరాల ) ఆగస్ట్ 20 : చీరాల రవాణా శాఖ కార్యాలయంలో రెడ్ టేపిజం రాజ్యమేలుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకే పని కోసం వంద సార్లు తిరిగినా ఉపయోగం ఉండడం లేదని వాహనదారులు వాపోతున్నారు. బ్యాంకు లోను ద్వారా వాహనాలు తీసుకొని కిస్తీలన్నీ కట్టేశాక కూడా ఆర్టీవో కార్యాలయం వారు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని కొందరు తెలిపారు. ఇదే పరిస్థితి డ్రైవింగ్ లైసెన్స్ కు దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఎదురవుతోందని వినికిడి.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఆడబిడ్డ నిధి పథకంపై కీలక అప్డేట్ ఇచ్చిన సర్కార్..!


అమరావతి : ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ వచ్చేసిం ది.ఈ పథకాల్లో ముఖ్యమైన వాటిని అమలు చేయాలని తాజాగా నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు.ఆర్థికంగా భారం పడని కొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగానే ఉందని కలెక్టర్లకు ఆయన తేల్చి చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో చూచాయగా చెప్పిన మాటలను బట్టి ఈ నెల నుంచే కనీసం మూడు పథకాలను అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు.వీటిలో ప్రధానంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. వీటితో పాటుగా ఎన్నికలకు ముందు ఇచ్చిన మరో రెండు కీలకమైన హామీలు నిరుద్యోగ భృతి. నెలకు 1500 రూపాయలు చొప్పున మహిళలకు ఇస్తామన్న ఆడబిడ్డ నిధి. ఈ పథకాలపై కూడా చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. ఈ రెండు పథకాలను సాధ్యమైనంత వేగంగా అమలు చేసే దిశగా అడుగులు వేయాలని భావిస్తున్నట్టు ఆఫ్ ది రికార్డ్ చెప్పుకొచ్చారు.ఇప్పటికే మెగా డీఎస్సీ, పెన్షన్లు పెంపు వంటి హామీలపై సీఎం చంద్రబాబు సంతకాలు చేయడం జరిగింది.ఇప్పటికే బీమా పథకం సొమ్మును రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఇంట్లో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తీసుకొచ్చిన బీమా పథకం సొమ్మును రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సుభాష్ ప్రకటించారు.దీని తర్వాత ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని అందించబోతున్నామని ప్రకటించినప్పటికి , దానిపై విధివిధానాలు పూర్తి కాకపోవడంతో ఈ హామీ అమలు వాయిదా వేయడం జరిగింది. ఆడబిడ్డ నిధి పథకం అమలుకు ఎన్డీఏ సర్కార్ శ్రీకారం చుట్టబోతోంది. మహిళలకు నెలకు రూ.1500 ఇచ్చే పథకాన్ని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనికి కావాల్సిన అర్హతలు త్వరలోనే విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చింది.ఆ హామీని నెరవేర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. సెప్టెంబర్ నెలలో ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా తల్లికి వందనం పథకం అమలుపై కూడా మంత్రి నిమ్మల రామానాయుడు శుభవార్త చెప్పారు. తల్లికి వందనం పథకంలో భాగంగా రాష్ట్రంలో స్కూల్ కు వెళ్తున్న ప్రతి విద్యార్థికి రూ.15 వేలు త్వరలోనే వారి అకౌంట్లలో జమ చేస్తామని వెల్లడించారు. వీటికి సంబంధించిన అధికారులతో మాట్లాడిన నిమ్మల.. అతి త్వరలో మరిన్ని వివరాలు ప్రకటిస్తామని అన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన అన్ని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# తగినన్ని బాత్రూమ్‌లూ లేకపాయే.. ఇవి అసలు అంతర్జాతీయ స్టేడియాలేనా?: పీసీబీ చీఫ్



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ (%జష్ట్రువఎజూఅశీఅం ్తీశీజూష్ట్రవ% 2025) జరగనుంది. దీంతో ఆయా స్టేడియాల్లో సదుపాయాలపై పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నక్వీ దృష్టిసారించారు.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు చాలా దూరంగా పాక్ స్టేడియాలు ఉన్నట్లు గుర్తించారు. తాజాగా లాహోర్‌లోని గడాఫీ స్టేడియాన్ని ఆయన సందర్శించారు. సదుపాయాల కల్పన పెద్ద సవాలుగా నిలవనుందని అభిప్రాయపడ్డారు. మొత్తం పునర్‌నిర్మాణం చేపట్టాల్సి ఉండొచ్చని పేర్కొన్నారు."పాక్‌లోని స్టేడియాలకు, అంతర్జాతీయ ప్రమాణాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉంది. అసలు వాటిని ఇంటర్నేషనల్ స్టేడియాలుగా చెప్పడం కూడా కష్టమే. ఒక్క ప్రమాణాన్ని కూడా అందుకోలేవు. తగినన్ని సీట్లు లేవు. కనీసం బాత్రూమ్‌లు కూడా లేకపోవడం బాధాకరం. మ్యాచ్‌లను చూసేలా ఉండే వ్యూ కూడా బాగోలేదు. వాటన్నింటిని మార్చాల్సిన అవసరం ఉంది. గడాఫీ స్టేడియం సమీపంలో ఓ హొటల్ కూడా నిర్మించనున్నాం. ఆ పనులను కూడా ప్రారంభిస్తాం. అయితే, ఎప్పుడు నిర్మాణాలు పూర్తవుతాయనేది తెలియదు. ఫ్రంటీర్ వర్క్స్ ఆర్గనైజేషన్ (%ఖీఔ%) సిబ్బంది రాత్రి, పగలు కష్టపడుతున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ స్టేడియాలుగా మారుస్తామనే నమ్మకం ఉంది. ప్రాథమిక మౌలిక వసతులను కల్పించడమే మా తొలి ప్రాధాన్యం" అని నక్వీ వెల్లడించారు.ఛాంపియన్స్ ట్రోఫీ వచ్చే మార్చిలో జరగనుంది. అందుకోసం ఎప్పుడో పనులను పీసీబీ ప్రారంభించింది. క్రికెట్ స్టేడియాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఇప్పటికే 17 బిలియన్ల పాకిస్థాన్ రూపాయలను కేటాయించింది. ఈ టోర్నీలో భారత్ ఎక్కడ ఆడుతుందనేది ఇంకా ఖరారు కాలేదు. పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని బీసీసీఐ పెద్దలు ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో హై బ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించాలని ఐసీసీ భావిస్తుందనే క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

# మోర్గాన్ స్టాన్లీ బాస్ సముద్రంలో గల్లంతు: మునిగిన యాట్ ప్రయాణికుల్లో ఆయన పేరు..!



అమరావతి : సిసిలీ వద్ద సముద్రంలో బోల్తాపడిన బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్‌లో హైప్రొఫైల్ వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ ప్రమాదంలో అటానమీ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు మైక్ లించ్ ఆచూకీ గల్లంతైన విషయం తెలిసిందే. తాజాగా ఇదే పడవలో మోర్గాన్ స్టాన్లీ ఇంటర్నేషనల్ బ్యాంక్ ఛైర్మన్ జోనాథన్ బ్లూమర్, ఆయన సతీమణి, క్లిఫ్‌ఫోర్డ్ ఛాన్స్ లాయర్ క్రిస్ మోరవిల్లో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సిసిలీ సివిల్ ప్రొటెక్షన్ విభాగాన్ని ఉటంకిస్తూ బీబీసీ వెల్లడించింది. మిగిలిన నలుగురు ఎవరనే విషయం బయటకు రావాల్సి ఉంది.దాదాపు 56 మీటర్ల పొడవున్న బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్ మొత్తం 22 మందితో ప్రయాణం మొదలుపెట్టింది. వీరిలో బ్రిటన్, అమెరికా, కెనడా వాసులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో తీవ్రమైన సుడిగాలి కారణంగా పడవ బోల్తాపడింది. ప్రమాదం నుంచి 15 మందిని కాపాడారు. షిప్ కుక్ మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ట్రిప్‌ను తన సహోద్యోగుల కోసం లించ్ ప్లాన్ చేసినట్లు ఆయన ప్రతినిధి వెల్లడించారు. అమెరికాలో ఓ మోసం కేసులో లించ్ ఇటీవలే నిర్దోషిగా బయటపడ్డారు.

**గంటల వ్యవధిలో లించ్ కో-డిఫెండెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి**

లించ్‌పై అమెరికా టెక్ దిగ్గజం హెచ్‌పీ సాఫ్ట్‌వేర్ చౌర్యంపై గతంలో కేసు వేసింది. ఈ కేసులో లించ్‌తోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న స్టీఫెన్ చాంబర్లైన్ కూడా నేడు యాదృచ్ఛికంగా ప్రాణాలు కోల్పోయాడు. యాట్ మునిగిన గంటల వ్యవధిలోనే ఈ ఘటన జరిగింది. కేంబ్రిడ్జ్‌షైర్‌లో స్టీఫెన్ శనివారం జాగింగ్ చేస్తుండగా ఓ కారు ఢీకొంది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడి లైఫ్ సపోర్టింగ్ వ్యవస్థపై ఆసుపత్రిలో ఉన్నాడు. లించ్ మరణించిన గంటల వ్యవధిలోనే అతడు కూడా ప్రాణాలు వదిలాడు.

# డ్రాగన్ 'ఫల'మస్తోంది..



బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్‌లో ఇద్దరు రైతులు ఐదెకరాల్లో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ పంట ఫలమస్తోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎకరానికి ఆరు లక్షల పెట్టుబడి పెట్టి డ్రాగన్ ఫ్రూట్ పంటను రైతులు సాగు చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయా లని భావించి ఇద్దరు రైతులు డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేయడం ప్రారంభించారు. ఏడాది గడిచినా సరైన ఎదుగుల లేక పోవడం, మార్కెట్‌లో రోజు రోజుకు డ్రాగన్ ఫ్రూట్ ధర పడిపోవడంతో రైతులు కొంత ఆందోళన చెందారు. కానీ ప్రస్తుతం డ్రాగన్ కాత ప్రారంభంకావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏడాదిన్నర తరువాత కాత ప్రారంభం కావడంతో ఆశలు పెంచుకుంటున్నారు. మరో ఆరు నెలల తరువాత పూర్తి స్థాయిలో కాత వస్తుందని రైతులు అంటున్నారు. మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్ ధర కూడా రోజురోజుకూ తగ్గుతోంది. పూర్తి స్థాయి కాత వచ్చే వరకు ఇంకా ఎంత ధర తగ్గుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**భారీ పెట్టుబడి :** డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేసేందుకు భారీ పెట్టుబడి అవసరమని రైతులు అంటున్నారు. ఎకరానికి 6 లక్షల చొప్పున ఖర్చు అవుతుందన్నారు. ఎకరం పంటలో డ్రాగన్ ఫ్రూట్ సాగుచేసేందుకు సుమారు 600 సిమెంట్ పోల్స్, 2200 మొక్కలు అవసరం అవుతాయని వారు తెలుపుతున్నారు. డ్రిప్ ఇతర సామగ్రి ఇలా అన్నీ కలుపుకుంటే ఎకరానికి ఆరు లక్షల వరకు ఖర్చు అవుతుంది. అంతే కాకుండా పంట రెండు సంవత్సరాల తరువాత కాత కాయడం ప్రారంభమవుతుంది. ఒక్కసారి సాగు చేస్తే 20 ఏళ్ల వరకు పంట దిగుబడి వస్తూనే ఉంటుంది. అంతర పంటగా కూరగాయలు, పూల మొక్కలను సాగు చేసుకోవచ్చు. ప్రస్తుతం అంతర పంటగా సోయాను రైతులు సాగు చేస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు ప్రారంభించి ఏడాది గడిచినప్పటికీ సరైన ఎదుగుదల కనిపించడం లేదని రైతులు కొంత మేర ఆందోళన చెందారు. ప్రస్తుతం మొక్కల ఎదుగుదలతోపాటు కాత కూడా కాస్తుండటంతో రైతులకు ఆ బెంగ తీరింది. డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న రైతులకు సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహించడం లేదు. కనీసం ఉద్యానవన శాఖ అధికారులు డ్రాగన్ ఫ్రూట్‌పై ఎలాంటి సూచనలు కూడా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కాత కాసే సమయంలోనైనా సరైన సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. అధికారులు స్పందించి రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. సరైన సమయంలో సరైన సూచనలు చేస్తే పంట గట్టెక్కె అవకాశం ఉంది.

# కాలగర్భంలోకి జగన్ మానస పుత్రిక - తాజా నిర్ణయంతో..!


అమరావతి :ఏపీ ప్రభుత్వం వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. జగన్ హయాంలో తీసుకున్న విధాన పరమైన నిర్ణయాలను మార్పు చేస్తోంది. జగన్ పాలనలో ఎక్సైజ్ విధానాన్ని ఇప్పుడు పూర్తిగా మార్పులు చేస్తున్నారు.పాత మద్యం బ్రాండ్లను తిరిగి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు చేయనున్నారు. ఇదే సమయంలో జగన్ తన మానస పుత్రికగా చెప్పుకొన్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) కాలగర్భంలో కలిసిపోనుంది.

**రద్దు దిశగా:** వైసీపీ హయంలో రూపుదిద్దుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోపే ఈ వ్యవస్థను ఎత్తేసి, ఎక్సైజ్ శాఖకు సంపూర్ణంగా పూర్వరూపం తీసుకురానుంది. ఇందుకోసం తాజాగా ఎక్సైజ్ శాఖ తయారుచేసిన ప్రతిపాదనలను సాధారణ పరిపాలన, న్యాయ శాఖల పరిశీలనకు పంపుతున్నారు. ఈ నెల 28న జరిగే కేబినెట్ సమావేశంలో సెబ్ రద్దుకు ఆమోదం తెలుపుతారు. ఆ వెంటనే ఎక్సైజ్ చట్టంలో సవరణలతో ఆర్డినెన్స్ జారీచేసి సెబ్‌ను పూర్తిగా రద్దుచేస్తారు.

**ప్రక్షాళన :** ఆ తరువాత ఎక్సైజ్, సెబ్‌లలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, కానిస్టేబుళ్లకు కలిపి ఒకేసారి బదిలీలు చేపడతారు. సెప్టెంబ రు 5 నుంచి 15లోగా బదిలీలు పూర్తికావాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది.ఈలోగా వ్యవస్థ మొత్తాన్ని పునర్వ్యవస్థీకరించనుంది. ఎక్సైజ్, సెబ్ రెండు వేర్వేరు విభాగాల్లో ఉన్నందున అధికారులకు జీరో సర్వీసు ప్రామాణికంగా బదిలీలు చేసే అవకాశం ఉంది. కానిస్టేబుళ్లు స్టేషన్లలోనే ఉన్నందున వారికి కొంత సర్వీసును ఆధారంగా తీసుకుని బదిలీలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**బలోపేతం:** ఎక్సైజ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ కీలకంగా ఉంటుంది. రాష్ట్ర, జిల్లా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ స్థాయిల్లో ప్రత్యేక స్క్వాడ్‌లు ఉంటాయి. సెబ్‌ను రద్దుచేసి ఎక్సైజ్‌ను పాత విధానంలోకి తీసుకొస్తే ప్రధాన కార్యాలయంలో ఒక అదనపు కమిషనర్, ముగ్గురు జాయింట్ కమిషనర్లు ఉంటారు. మొత్తంగా 67 మంది ఇక్కడ ఉంటారు. బేవరేజెస్ కార్పొరేషన్‌లో 36 మంది, డిస్టిలరీ విభాగంలో 302 మంది, జిల్లాల్లో 96 మంది, ఎక్సైజ్ స్టేషన్లలో 3,333 మంది, అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందా ల్లో 295 మంది, ఈఎస్ టాస్క్‌ఫోర్స్ బృందాల్లో 334 మంది, చెక్‌పోస్టుల్లో 313 మంది, మద్యం డిపోల్లో 138 మంది చొప్పున సిబ్బంది ఉంటారు.

# మెజారిటీ రాకపోయినా మోడీ అజెండా మారలే..!



అమరావతి : ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి జనం సంపూర్ణ మెజారిటీ ఇవ్వలేదు. మోడీ, షా డబుల్ ఇంజిన్ సిద్ధాంతాన్ని దేశ ప్రజలు నిర్ద్వంద్వంగా నిరాకరించారు.అందుకే భాగస్వామ్యపక్షాల మద్దతు లేకుండా ప్రభుత్వాన్ని నడపలేని విధంగా తీర్పు ఇచ్చారు. అయినా ప్రధాని మోడీ తీరు మారలేదు. తనను వ్యతిరేకించే శక్తులను ఇసుమంతైనా సహించేది లేదని విస్పష్టంగా చెప్పేశారు. పంద్రాగస్టు నాడు ఎర్రకోట బురుజులపై నుంచి చేసిన ప్రసంగంలో మోడీ సమీప భవిష్యత్ లో తమ ప్రభుత్వం ఏం చేయబోతోందో శషబిషలకు తావు లేకుండా వెల్లడించారు.దేశాన్ని తాను ఏ విధంగా నడిపించబోతున్నారో చెప్పడమే కాకుండా.. తన విధానాలకు అడుగడుగునా అడ్డు తగులుతున్న శక్తులు, పార్టీలకు పరోక్షంగా హెచ్చరికలూ జారీ చేశారు. కొన్ని వర్గాలకు,మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలకు అభ్యంతరకరమైన వివాదాస్పదమైన అంశాలను గురించి కూడా ఆయన బహిరంగంగా ప్రకటించేశారు. ఔను మోడీ మూడో సారి అధికారం చేపట్టిన తరువాత తొలి సారి ఎర్రకోటబురుజులపై చేసిన ప్రసంగంలో ఆయన తన అజెండా ఏమిటన్నది విస్పష్టంగా వెల్లడించారు.గత పదేళ్లుగా తన ప్రభుత్వం అనుసరించన విధానాలలో ఎటువంటి మార్పూ ఉండదని తేల్చేశారు. తమద సంకీర్ణ ప్రభుత్వమే అయినప్పటికీ, ఆధిపత్యం, పెత్తనం మాత్రం బీజేపీదేనని కుండబద్దలు కొట్టేశారు. ప్రజలు తన వ్యతిరేకతను స్పష్టంగా చాటిన ఉమ్మడి పౌరస్మృతి, ఒకే దేశం-ఒకే ఎన్నికలు వంటి అంశాలలో వెనకడుగే లేదని చాటారు. అంతే కాదు తన 'మిత్రుడు' అదానీపై ఆరోపణలు చేయడమంటే దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేయడమేనని అన్యాపదేశంగా సెలవిచ్చారు.దేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేయడానికి ప్రయత్నిస్తున్న శక్తుల ఆటలు సాగనివ్వబోమని హెచ్చరించడం ద్వారా హిండెన్ బర్గ్ నివేదికను తప్పుపట్టారు. పెద్ద సంఖ్యలో యువతీ యువకులు రాజకీయాల్లోకి రావడం ఆహ్వానించదగ్గ అంశాలే అయినా ఉమ్మడి పౌరస్మృతి వంటివి వివాదాస్పద అంశాలనడంలో సందేహం లేదు. మోడీ ప్రసంగించే ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని రెండవ వరుసలో కూర్చోబెట్టడం కూడా మోడీ అహంకారపూరిత వైఖరికి అద్దంపడుతోంది. ఇక అవినీతిపై పోరాటం అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూనే.. నిఘా సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులకు ఉపయోగించుకుంటున్నారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్రం పట్టించుకోవడం లేదు. మొత్తం మీద గత పదేళ్ల పాలనకు కొనసాగింపుగానే రానున్న ఐదేళ్ల పాలన ఉంటుందని మోడీ తన ప్రసంగంలో విస్పష్టంగా తేల్చేశారు.

# తిరుమల బ్రహ్మోత్సవాల షెడ్యూల్ - టీటీడీ కీలక నిర్ణయం..!



అమరావతి : తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వాహన సేవలు నిర్వహించనున్నారు. కీలకమైన గరుడ వాహన సేవ అక్టోబర్ 8న నిర్వహిస్తారు. ఈ సమయంలో టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంది.

**బ్రహ్మోత్సవాలు:** అక్టోబర్ 4న సాయంత్రం 05:45 నుండి 6 గంటల వరకు ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహన సేవ ఉంటుంది. 5న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం. 6న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహన సేవ నిర్వహిస్తారు. 7న ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవలు :** అక్టోబర్ 8న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుండి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. 9న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహన సేవ ఉంటుంది. 10న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం,రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహన సేవలు నిర్వహిస్తారు. అక్టోబర్ 11న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం సేవ నిర్వహించనున్నారు. 12న ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10:30 వరకు ధ్వాజావరోహణం ఉంటాయి.

**టీటీడీ ఏర్పాటు :** బ్రహ్మోత్సవాల్లో రెండు, మూడు, నాలుగో రోజుల్లో మధ్యాహ్నం సమయంలో రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు స్నపనం తిరుమంజనం నిర్వహించను న్నారు. ఇక బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ వాహనసేవకు లక్షల్లో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. బ్రహ్మోత్సవాల వేళ బ్రేక్ దర్శనాలు, సేవలను రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# ప్రభుత్వ ఆదేశాలు పట్టని మనోహర్ శాఖ - భారీ షాక్..!



అమరావతి : ప్రభుత్వ ఆదేశాలను పౌరసరఫరాల శాఖ అమలు చేయటం లేదు. పేదలకు ప్రభుత్వం అందించాలని నిర్ణయించిన సరుకులు అందకుండా భారీ షాక్ ఇస్తోంది. ఆగస్టు నుంచే ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు ఉచిత బియ్యంతోపాటు రాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరా చేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించింది.కానీ, నాదెండ్ల మనోహర్ మంత్రిగా ఉన్న పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం భిన్నంగా వ్యవహరిస్తున్నారు.

**బియ్యం మాత్రమే:** ఏపీలో ఈ నెల నుంచి రేషన్ సరుకుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు ఉచిత బియ్యంతోపాటు రాయితీపై కందిపప్పు, పంచదారను కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ, వచ్చే నెల సెప్టెంబర్ కోటాలో కూడా రేషన్ సరుకుల్లో కూడా కందిపప్పు, పంచదార ఉండదు. సెప్టెంబరు కోటాలో కూడా కేవలం బియ్యం మాత్రమే సరఫరా చేయనున్నారు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.180 దాటిపోగా... పంచదార కిలో దాదాపు రూ.50కు చేరువైంది.

**ప్రభుత్వం ఆదేశించినా:** దీంతో, ప్రభుత్వం వీటిని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తామని చెప్పటంతో ప్రభుత్వం రేషన్ ద్వారా కిలో కందిపప్పు సబ్సిడీపై రూ.67కి, పంచదార రూ.17కే అందిస్తుందని పేదలైన కార్డుదారులంతా గంపెడాశలు పెట్టుకున్నారు. ఆగస్టు నుంచి అక్టోబరు వరకు 3 నెలలకు సరిపోయేలా మొత్తం 22,500 మెట్రిక్ టన్నుల కందిపప్పు, 17,538 మెట్రిక్ టన్నుల పంచదార సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా గత జూలై నెలలో టెండర్లు ఆహ్వానించింది.

**ఏం జరుగుతోంది:** జ్యుడీషియల్ ప్రివ్యూ నుంచి అనుమతులు లభించిన తర్వాత కూడా కందిపప్పు టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లకుండా పౌర సరఫరాల శాఖ నిలిపివేసింది. చక్కెర సరఫరాదారులు ఎక్కువ ధరలు కోట్ చేశారనే కారణంతో అధికారులు ఆ టెండరును రద్దు చేసేశారు. దీంతో, గత రెండు నెలలుగా రాష్ట్రం మొత్తంగా పంచదార పంపిణీని కూడా నిలిపివేశారు. వచ్చేనెల వినాయక చవితి పండగకు పేదలకు పప్పు, పంచదార ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. దీంతో, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ఏంటనేది కీలకంగా మారుతోంది.

# అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఉరితీయాలి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 20 : కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిని అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను బహిరంగంగా శిక్షించాలని కోరారు ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్,బిజెపి సీనియర్ నాయకులూ,మానవత శాఖ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి,మానవత అధ్యక్షులు ఖాదర్ బాష,గౌరవ సలహాదారుడు వెంకటరమణ,మాజీ అధ్యక్షులు చింతం వెంకట్రామి రెడ్డి లు.కలకత్తాలో ఇటివలే జరిగిన వైద్యురాలి హత్యకు నిరసనగా అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాల,మానవత కుటుంబ సభ్యులు ,బిజెపి పార్టీ శ్రేణులు,విస్వహిందు పరిషత్ అధ్వర్యంలో విద్యార్ధులచే బారి ర్యాలి నిర్వహించారు.ఈ ర్యాలి స్థానిక కొత్తపేట రామాలయం




నుండి తహసిల్దార్ కార్యాలయం బస్టాండ్ సర్కిల్ మీదగా నేతాజీ కూడలి వరకు కొనసాగింది.నేతాజీ కూడలి వద్ద మనవహారంగా ఏర్పడి మహిళా వైద్యురాలు హత్యకు పాల్పడిన వారిని శిక్షించాలి ,మహిళలకు ప్రేత్యేక రక్షణ వ్యవస్థను తీసుకురావాలని నినాదాలతో హెూరెత్తించారు.ఈ ర్యాలీ లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ చంద్ర శేఖర్,రూరల్ సీఐ తులసి రాం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం పాటుపడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. మహిళావైద్యుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేకచట్టాలు చేయాల్సిన అవసరం ఉందని కలకత్తాలో మహిళా వైద్యురాలిపై ఇటీవల జరిగిన ఘటన సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా ఉందన్నారు. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. డ్యూటీలో ఉన్న 31 ఏళ్ల మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశ ప్రజలను కలచివేసిందన్నారు. ప్రాణాలను కాపాడే వైద్యురాలిపట్ల జరిగిన దారుణం పునరావృతం కాకుండా మహిళా వైద్యులకు ప్రత్యేక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో చైర్మన్ షకీల్,ఉపాధ్యక్షులు గంగాధర్ నాయుడు,మాజీ అధ్యక్షులు గుండ్లూరు వెంకటేష్,మానవత కుటుంబ సభ్యులు విస్వహిందు పరిషత్ నాయకులూ సుబ్బయ్యస్వామి,భాను,బిజెపి నాయకులు వెంకటరామ రాజు,జయచంద్ర,హరినాధ రెడ్డి విద్యార్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

### ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి
### క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి
### చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 20 : కడప జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పీ.ఎస్ గారి ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు లో భాగంగా మంగళవారం చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు విద్యార్థుల కు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ పురుషోత్తం రాజు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ %ు% బ్యాడ్ టచ్, సోషల్ మీడియా %ు% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ పురుషోత్తం రాజు తెలియజేశారు.

## నూతన పారిశ్రామిక విధానం 2024-29 ని రూపొందిస్తాం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) ఆగస్టు 20 : జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సలహాలు మరియు సూచనలను పరిగణలో తీసుకొని నూతన పారిశ్రామిక విధానం 2024-29 ని రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నూతన పారిశ్రామిక విధానం 2024-29 పై పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు,వివిధ శాఖల నుంచి సూచనలు సలహాల కోసం ప్రత్యేక జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు. జిల్లాలో ఏర్పాటు అయిన మరియు ఏర్పాటు చేయబోయే వివిధ పరిశ్రమల గురించి, జిల్లాకు ఉన్న ప్రత్యేక ప్రయోజనాల గురించి మరియు పరిశ్రమల ఏర్పాటుకు ఎదురవుతున్న సవాళ్ల గురించి జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్. పారిశ్రామిక సంఘాలు, మేధావి వర్గాలు, వివిధ శాఖల నుంచి సూచనలు మరియు సలహాలు అడగగా .పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ. పారిశ్రామిక విధానం 2015-20 లో కొన్ని మంచి విధానాలు ఉన్నాయని, వాటిని మళ్లీ పునరుద్ధరించే బాగుంటుందన్నారు. పారిశ్రామిక ఎస్టేట్లో కనీస అవసరాలు అయిన రోడ్లు, నీటి సౌకర్యం, తదితర మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటులో ముఖ్యమైన స్టాంపు డ్యూటీ తీసివేస్తే బాగుంటుందని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు కొన్ని సంవత్సరాలపాటు టాక్స్ హాలిడేస్ ను ప్రకటిస్తే ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని సూచించారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మేధోసంపత్తి విధానాన్ని తమకు అనుగుణంగా మార్చుకుంటున్నాయని ఎం ఎస్ ఎం ఈ లను ఇబ్బంది పెడుతున్నాయని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.గౌరవ ముఖ్యమంత్రి గారు



ఆంధ్రప్రదేశ్లో వీలైనన్ని ఎక్కువ పరిశ్రమలు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారని ఇందులో భాగంగానే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో భూమి అందుబాటులో ఉందని, చదువుకున్న విద్యావంతులు మరియు నైపుణ్యత కలిగిన కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వీరందరికీ తగినన్ని ఉద్యోగాలు కల్పించాలంటే మన జిల్లా యొక్క బలాలు మరియు బలహీనతలను దృష్టిలో పెట్టుకొని పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలన్నారు. మన జిల్లాలో టమాటో, అరటి, మామిడి వంటి పళ్ళ ఉత్పత్తి చాలు ఎక్కువగా ఉంటుందని, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఎక్కువగా ఏర్పాటు చేస్తే మన జిల్లా నుంచి పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. పర్యాటక శాఖను కూడా ఒక పరిశ్రమలాగా భావించి మన జిల్లాలో యువతకు ఉద్యోగాలు కల్పించవచ్చు అన్నారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యుల సలహాలను మరియు సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్యలను పరిష్కరించే విధంగా నూతన విధానాన్ని రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూరిబాబు, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### వినాయకుడిని దర్శించుకున్న భక్తులు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు 20 : రామసముద్రం మండల కేంద్రంలోని బజారు వీధిలో వెలసి ఉన్న వినాయకుడి ఆలయంలోనూ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలోనూ ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకల తోరణం తో శ్రీ వీరాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరి అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ప్రతి మంగళవారం స్వామివారికి అభిషేకం నిర్వహిస్తున్నట్లు అలాగే వినాయకుడికి సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతినెల 24 ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్



రాయల్ జర్నలిజం ( నరసరావు పేట ) ఆగస్టు 20 : ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4వ శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు తెలిపారు. ఈనెల 24న తొలి గ్రీవెన్స్ ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా ఇదే అంశమై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

## పూల వ్యర్థాలతో వ్యాపారం.. నెలకు రూ.4 లక్షల వరకు ఆదాయం!



అమరావతి : ఆలోచన ఉండాలే కానీ, వ్యాపారం చేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. వాటిని ఆచరణలో పెట్టడమే తెలియాలి. ఇలాంటి ఒక వినూత్న ఆలోచనతో వ్యాపారాన్ని విజయవంతంగా నడుపుతున్నాడు ఒక యువకుడు.చాలా మంది పూలు ఎండిపోయిన తర్వాత, దేనికీ పనికి రావని భావిస్తారు. వాటిని నదుల్లో పడేస్తుంటారు. కానీ శివరాజ్ నిషాద్ అనే వ్యక్తి మాత్రం, ఈ ఎండిపోయిన పూలలో ఓ అద్భుత వ్యాపార అవకాశాన్ని చూశారు. ఫార్మాస్యూటికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగంతో విసుగు చెందిన నిషాద్, ఎండిపోయిన పూలతో వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేయాలని నిర్ణయిచుకున్నాడు.ఉత్తరప్రదేశ్, షేక్‌పూర్‌లో తమ పొలంలో పూలు పండించడానికి తిరిగి వచ్చేశాడు. చాలా పువ్వులు త్వరగా పాడైపోవడాన్ని అతను గమనించాడు. కాబట్టి వాటి షెల్ఫ్ లైఫ్‌ని పొడిగించడానికి, కొత్త ప్రొడక్టులను రూపొందించడానికి వాటిని ఎండబెట్టడంపై దృష్టి పెట్టాడు.

**పూలతో వ్యాపారం :** శివరాజ్ నిషాద్, పువ్వుల షెల్ఫ్ లైఫ్‌ని, మార్కెట్ విలువను పెంచే మార్గాలపై పని చేయడం ప్రారంభించాడు. పూలను ఎండబెట్టడం వల్ల వాటి నాణ్యతను సంరక్షించవచ్చని, ఆయుర్వేద, మూలికా పరిశ్రమలో వినియోగానికి ప్రత్యామ్నాయాలను కనుగొనవచ్చని గ్రహించాడు.పూలను డ్రైయింగ్ చేయడం కొత్తది కానప్పటికీ, నిషాద్ పద్ధతి సృజనాత్మకంగా ఉంది. పూలలో ప్రధాన సమస్య ఏంటంటే, అవి తక్కువ షెల్ఫ్ లైఫ్ కలిగి ఉంటాయి. కోసిన కొద్ది రోజుల్లోనే కుళ్ళిపోతాయి. వాటిని ఎండబెట్టడం ద్వారా వాటి రంగు, సువాసన, ఔషధ ప్రయోజనాలను రక్షించవచ్చు. అవి కొన్ని సంవత్సరాల పాటు ఈ లక్షణాలు కోల్పోవు.బ్లూ పీ ఫ్లవర్‌ని బ్లూ టీ వంటి హెర్బల్ టీలను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఇది యాంటీ ఏజింగ్, యాంటీ డయాబెటిక్, యాంటీఆక్సిడెంట్ గుణాలు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది నిషాద్ మొదటి ముఖ్యమైన ఆవిష్కరణ. అతను టీలు, సిరప్‌లు, ప్రిజర్వ్‌లలో ఉపయోగించడం కోసం మందార, చమోమిలే సహా ఇతర పువ్వులను ఎండబెట్టడం ప్రారంభించాడు.

**సోలార్ డ్రైయర్ల వాడకంతో కీలక మలుపు :** సోలార్ డ్రైయర్ల వినియోగం నిషాద్ వ్యాపారంలో కీలక మలుపు. ప్రారంభంలో, అతను ఎండలో పువ్వులను ఎండబెట్టాడు. దీనికి దుమ్ము, పక్షులు, వాతావరణ సమస్యలు ఎదురయ్యేవి. ఉత్పత్తిని నాశనం చేసేవి. అయితే సోలార్ డ్రైయర్‌లు ఈ సమస్యలకు చెక్ పెట్టాయి.సోలార్ డ్రైయర్ దుమ్ము లోపలికి చేరకుండా చూస్తుంది. దానిలో డ్రై అయ్యే ప్రొడక్ట్ ఫుడ్-గ్రేడ్, 100% స్వచ్ఛమైనది. డ్రైయర్‌లు 40, 45 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచడం ద్వారా పూలను వాటి అసలు రంగు, వాసనను, నాణ్యతను కోల్పోకుండా ఉండేలా చూస్తాయి. ఈ టెక్నిక్ ద్వారా ప్రొడక్ట్ వాణిజ్య ఆకర్షణ, షెల్ఫ్ లైఫ్ రెండూ పెరిగాయి.

**రైతులను, మొత్తం ఆదాయాన్ని బలోపేతం చేయడం :** నిషాద్ పూల వ్యాపారం ఇప్పుడు నెలకు 500-1,000 కిలోల పూలను విక్రయిస్తుంది, దీని వలన దాదాపు రూ.1,00,000 నుంచి రూ.4,00,000 ఉంటుంది. ఈ వ్యాపారం వందలాది మంది స్థానిక రైతులకు మద్దతునిస్తుంది. దాదాపు 10 మందికి స్థిరమైన ఉపాధిని కల్పిస్తుంది. అందులో సగం మంది మహిళలు ఉన్నారు.400-500 మంది రైతులు నిషాద్ నెట్‌వర్క్‌లో భాగంగా ఉన్నారు. రైతుల నుంచి ఉత్పత్తులను తాజాదైనా ఎండినదైనా సరసమైన ధరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. నిషాద్ స్థానిక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మార్చేశారు. ఈరోజు రైతులు పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందని, నిషాద్‌కే ఉత్పత్తులు ఇస్తున్నారు.

**సవాళ్లు, విజయాలు :** ఏదైనా వ్యవస్థాపక ప్రయాణం లాగానే, నిషాద్‌కి కూడా కష్టాలు ఉన్నాయి. వ్యవసాయం చేసి, ఉద్యోగం చేసిన తర్వాత అమ్ముకుని వ్యాపారాన్ని పెంచుకునేందుకు కష్టపడ్డాడు. అయినప్పటికీ, అతను వ్యక్తిగత నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు అతని పట్టుదల ఫలించింది మరియు అతని వ్యాపారం విజయవంతం కావడానికి సహాయపడింది.పూలను ఎండబెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు బోధించడం మరియు సోలార్ డ్రైయర్‌ల వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా చేయడం ప్రధాన అడ్డంకులలో ఒకటి. కానీ నిలకడగా కష్టపడి తన సత్తాను నిరూపించుకోవడం ద్వారా వారి సహకారాన్ని, నమ్మకాన్ని పొందగలిగాడు.

**సవాళ్లను అధిగమించడం:** నిషాద్ తన ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాడు. అతను తన ఉత్పత్తులను విక్రయించడానికి, ప్రారంభంలో వ్యాపారాన్ని పెంచుకోవడానికి చాలా కష్టపడ్డాడు. అయితే నిషాద్ కృషి, పట్టుదల ఫలించాయి. అతను బలమైన వ్యక్తిగత నెట్‌వర్క్‌ను నిర్మించాడు. ఇది అతని వ్యాపారం విజయవంతం కావడానికి సహాయపడింది. పూలను ఎండబెట్టడం,

## భారత్ బంద్-సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పుకు నిరసనగా..!



అమరావతి : ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం కల్పిస్తున్న రిజర్వేషన్ కోటాలో మార్పులు చేస్తూ వర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాజాగా ప్రకటించిన తీర్పుపై ఓ వర్గంపై నిరసన వ్యక్తమవుతోంది. సుప్రీంకోర్టు తీర్పు వల్ల ఎస్సీ, ఎస్టీల్లో విభజన ఏర్పడుతుందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో దేశంలో రిజర్వేషన్ల రక్షణ కోసం పోరాటం చేస్తున్న రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి రేపు భారత్ బంద్ కు పిలుపునిచ్చింది.ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బంద్ కు పిలుపునిచ్చింది. అన్ని రాష్ట్రాల్లోనూ సంపూర్ణంగా బంద్ పాటించాలని సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని రిజర్వేషన్ బచావో సంఘర్ష్ సమితి కోరుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. సున్నితమైన అంశం కావడంతో దీనిపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.రేపటి బంద్ లో అత్యవసర, అంబులెన్స్ సేవలు, ఆసుపత్రులు, వైద్య సేవలకు మినహాయింపు ఇస్తున్నట్లు బంద్ నిర్వాహకులు తెలిపారు. అయితే ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు యథావిధిగా పనిచేస్తాయని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అప్రమత్తం అయ్యాయి. కొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలు ముందుగానే బంద్ కు సంఘీభావంగా మూసివేసేందుకు సిద్ధమవుతున్నాయి.

## ఆరోగ్యశ్రీ సేవల్లో మార్పులు - అమలులో ఇక నుంచి..!

అమరావతి : ఏపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ సేవల్లో కొత్త విధానం అమల్లోకి తెచ్చేలా కసరత్తు చేస్తోంది. ఆరోగ్యశ్రీ స్థానంలో హైబ్రిడ్ హెల్త్ కేర్ మోడల్ తీసుకొచ్చేలా అడుగులు వేస్తోంది.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ తో పాటుగా భీమా కంపెనీలను ఏకీకృతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం అవుతోంది. భీమా కంపెనీలతోనూ చర్చలు చేసింది. పూర్తి స్థాయిలో చర్చల తరువాత తుది నిర్ణయం తీసుకోనుంది.

**కసరత్తు :** ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవల్లో హైబ్రిడ్ విధానం దిశగా కసరత్తు ముమ్మరం చేసింది. ఆరోగ్యశ్రీ ట్రస్టు పరిధిలో ఉన్న 1.60 కోట్ల కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబం తరపున రాష్ట్ర ప్రభుత్వం రూ.1,700 నుంచి రూ.2,000 మధ్య ప్రీమియం కింద ఎంపిక చేసిన భీమా కంపెనీకి చెల్లించాల్సి రావచ్చని భావిస్తున్నారు. వార్షిక భీమా పరిధి రూ 2.50 లక్షల వరకు ఉంటుంది. ఆరోగ్య శ్రీ ట్రస్టు లెక్కల ప్రకారం ఈ ఖర్చు లోపు చికిత్స పొందే వారి సంఖ్య 97శాతం వరకు ఉంది. మిగిలిన వారికి ఖర్చు రూ 2.50 లక్షలు దాటితే ఆ మొత్తాన్ని ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా చెల్లించేలా ఆలోచన చేస్తున్నారు.




**హైబ్రిడ్ విధానం :** ఇప్పుడున్న లెక్కల ప్రకారం.. వార్షిక పరిమితి కింద నిర్దేశించిన రూ.25 లక్షల వరకు చికిత్స పొందుతున్నవారు రాష్ట్రంలో లేరు. అవయవ మార్పిడి, క్యాన్సర్ రోగులకు రూ.15 లక్షల వరకు ఖర్చవుతోంది. రూ.2.5లక్షలు కాకుండా ఇప్పటివరకు అధికంగా నమోదైన కేసులు రూ.5 లక్షల వరకు ఖర్చయినట్లు తెలుస్తోంది. వార్షిక పరిమితి పెరిగే కొద్దీ ప్రీమియం పెరుగుతుంది.

# BJP Leader Navneet Kaur Rana Demands Harsh Punishment Against Accused for Sexually Assaulting Minor



BJP leader Navneet Kaur Rana has demanded stringent measures in response to a disturbing incident at a school in Badlapur. In a passionate appeal, Rana urged both the government and the Home Minister to take decisive action against those responsible.In her statement, Rana emphasized the need for justice and accountability, reflecting on the recent Raksha Bandhan festival. "Yesterday was Raksha Bandhan, and I posted that the same hand that ties a rakhi should protect women," she remarked. "Such actions should not be committed against women."At the time the country is reeling under the horrifying incident of rape and murder of a resident doctor in Kolkata, another shocking incident has come to light in Badlapur near Mumbai. Two four-year-old girls were sexually assaulted by a school sweeper in a reputed school in Badlapur. The incident took place on August 12 and 13, reports say.The citizens have now called for a citywide shutdown over the delay by the school administration in filing an FIR and taking action against the accused. The citizens are protesting outside the school demanding answers for the safety of children, especially girl students in the school. The protest is receiving widespread support from local unions including rickshaw drivers, bus operators, local shopowners, and political parties.As per reports, the sexual abuse of the minors came to light after the girl refused to attend school.After a medical examination, the truth was known. Shockingly, it was confirmed later that another girl also underwent the abuse. Allegedly, a sweeper of the school named Akshay Shinde (23), working as a contract employee, sexually abused the girls inside school toilet.The citizens are furious because the parents were made to wait over 12 hours to file an FIR. The school administration also did not take swift action against the culprit. As per reports, the school administration has suspended the principal and class teacher and discontinued the contract with the agency which was providing sweepers.The citizens are not only protesting outside the school but also on the platforms of Badlapur railway stations demanding justice for school girls. "At Badlapur station the train movement from 10.10 am is held up due to protest for non-railway issues," informed Dr Swapnil Nila, spokesperson of central railway.

# Sonia Gandhi Bats For Khadi As Sole Fabric For Tricolour With A China Mention

New Delhi: Slamming the Modi government for the "rampant adoption" of machine-manufactured polyester flags, Congress leader Sonia Gandhi on Tuesday called for the restoration of khadi as the only fabric with the distinction of bearing the tricolour and asserted that the fabric must find its rightful place as an embodiment of national pride.Penning an article in The Hindu, Gandhi said Prime Minister Narendra Modi's renewed call for a 'Har Ghar Tiranga' campaign in the week leading up to the Independence Day offers an opportunity to collectively introspect on the national flag and its significance to the country."His (Modi) moral duplicity in paying deference to the national flag while pledging allegiance to an organisation that has remained, indifferent to it, is one matter.The rampant adoption of machine-manufactured polyester flags, with raw materials often imported from China and elsewhere, is another," she said.The Flag Code of India has historically required the national flag to be made of "hand spun and hand-woven wool/cotton/silk khadi bunting", she pointed out.Khadi, that coarse but versatile and sturdy fabric which the Mahatma himself spun and wove in his leadership of the national movement, is imbued with a special meaning in our historical and cultural memory, she said.Khadi is at once a symbol of our storied past, and an icon of Indian modernity and economic vitality, the Congress Parliamentary Party chief asserted.It was in deference to this eternal symbolism that the tricolour once bore the Mahatma's charkha as its centrepiece, and that the modern-day Indian flag used to insist on khadi as its sole fabric, Gandhi said."In 2022, on the auspicious occasion of the 75th anniversary of our Independence, the Government amended the code ('vide its order dated 30.12.2021') to include 'machine made...polyester ... bunting' and simultaneously exempted polyester flags from the Goods and Services Tax (GST). Thereby, it put them on the same tax footing as khadi flags," she said.At a time when it would have been appropriate to bind ourselves afresh to the service of our




country's national symbols, the Government chose to set them aside and pursue mass-market, machine-made polyester fabric, Gandhi said.She pointed out that the Karnataka Khadi Gramodyoga Samyukta Sangha (KKGSS) in Karnataka's Hubballi district, the country's sole national flag manufacturing unit accredited by the Bureau of Indian Standards (BIS), had to resort to an indefinite strike to call attention to the state-sponsored murder of India's khadi industry.This decision came at a time when India, far from its glory days as a global hub for polyester manufacturing, became a net importer of polyester yarn in 2023 and 2024, she said."We thus have the real misfortune of importing polyester yarn, primarily from China, and then weaving this imported yarn to produce cloth for our national flag. This shameful inversion of our national pride occurred at the time of grave encroachments by the Chinese armed forces on our borders, and at the peak of the Prime Minister's 'Aatmanirbhar Bharat spectacle," Gandhi said, in a scathing attack at the Centre."The hollowness and inadequacy of the government's vision has had direct and calamitous consequences for the Mahatma's foremost legatees - our khadi spinners and weavers," she said.The case of our national flag is not an exception, rather, it is a vividly poignant illustration of this government's general disinterest in cultivating India's storied handloom and handicraft traditions -khadi or otherwise, she said.Since 2014, the government has led a consistent effort to support big corporate interests and oligopolisation, and structurally dismantle our nation's micro, small and medium enterprises sector, home to our handloom industries, the Congress leader said."Demonetisation, a punitive GST, and the unplanned COVID-19 lockdown saw thousands of our handloom workers quit their professions. Our handloom traditions, a material testament to our shared history as a society and polity, have been unravelled by the high-handedness of this uncaring government," she alleged.The GST continues to be a burden on our handloom workers, with tax having been introduced on the final product as well as on raw materials such as yarns, dyes, and chemicals, she said."Our workers' consistent demands to exempt handlooms from GST have fallen on unsympathetic ears, even as surging costs, particularly of electricity and cotton fibre, squeeze them out," Gandhi said.The recently launched Vishwakarma Yojana, itself deficient on multiple accounts, fully excludes handloom spinners and weavers from its ambit, she noted."Meanwhile, in a perversion of the Mahatma's vision, the Government has taken no effort to empower our khadi spinners and weavers to form their own cooperatives outside of existing khadi institutions to market and sell their product," she said.Government procurement of khadi has fallen as departments choose to ignore or overrule mandates that require them to do so, she said."More worryingly, the government has failed to build a global audience for Indian handlooms. At a time when consumers across the world are beginning to prize sustainable sourcing and fair trade, the fabric on which Gandhiji's satyagraha was founded should have been globally treasured. Instead, even in his very own nation, Bapu's khadi is being denied its identity," she said.The Government has failed to regulate the market and khadi spun from semi-mechanised charkhas is being sold indiscriminately, and under the same tag as traditional hand-spun khadi, Gandhi said in her article.This is to the detriment of our khadi spinners, whose wages do not exceed Rs 200-Rs 250 a day despite their back-breaking manual labour, she said.(Except for the headline, this story has not been edited by Times Now staff and is published from a syndicated feed.)

# WCD minister Annapurna Devi demands Mamata's resignation



New Delhi, Aug 19 (PTI) Women and Child Development Minister Annapurn a Devi on Monday demanded the resignation of West Bengal Chief Minister Mamata Banerjee over the alleged rape and murder of a doctor in Kolkata.West Bengal is witnessing a wave of anger following the alleged rape and murder of the trainee doctor at the state-run RG Kar Medical College and Hospital in Kolkata.Women and Child Development Minister Annapu rna Devi took to X to criticise the Mamata Banerjee-led government for its "failure" to address the issue and the subsequent violence at the facility."The failure and insensitivity of the Mamata Banerjee government in the case of the doctor's rape and murder have pushed public outrage to its peak across Bengal. But instead of providing answers, the government is shamelessly suppressing dissent and threatening those who raise their voices," Devi wrote in her post.She further questioned Banerjee's moral standing and called for her resignation. The chief minister also holds home and health portfolios."Even leaders and MPs from Trinamool are now pointing fingers at their own government. If there is any shred of morality left in Mamata Banerjee, she should immediately step down," Devi added, using the hashtag #ResignMamata.The comments come as the case has sparked widespread protests both in the state and across the country.

# Know All About Nation-Wide Hadtaal on Wednesday; What Will Stay Open




The Reservation Bachao Sangharsh Samiti has announced a Bharat Bandh on 21 August 2024, in protest against the Supreme Court's ruling on SC/ST reservations.The Constitutional Bench of the Supreme Court delivered an important verdict on August 1, 2024.The main objective of this Bharat Bandh is to challenge the Supreme Court's decision on the reservation and demand its reversal.This bandh is expected to get the support of various social and political organizations. The purpose of the protest is to highlight the unjust decision of the court. In view of possible violence during the bandh, top police officials held a meeting for preparation through video conferencing. All divisional commissioners, district magistrates and senior police officers attended the meeting. Principal Secretary Home and Director General of Police (DGP) chaired the meeting and directed the officials to prepare for the demonstrations to be held on August 21.What Stays Open, Shut During Bharat Bandh on August 21Emergency and Ambulance services will remain openPolice services will remain active to maintain law and order.Hospitals and medical services will remain openPharmacies will also stay open to provide essential medications.Apart from these government offices, banks, schools and colleges will likely run effectively.

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# నాని నాలుగేళ్ల ప్రయత్నం.. శనివారంతో అయ్యేనా!




నేచురల్ స్టార్ నాని కెరీర్ ఆరంభంలో తెలుగు తో పాటు తమిళంలో కూడా పలు సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించాడు. తమిళంలో ఒక డైరెక్ట్ సినిమా కూడా చేయడం ద్వారా అక్కడి ప్రేక్షకులకు చాలా దగ్గర అయ్యాడు. అయితే ఆ తర్వాత కాలంలో టాలీవుడ్ లో బిజీ అవ్వడం, ఇక్కడి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లే ఎక్కువ సినిమాలు చేయడం ద్వారా తమిళ ప్రేక్షకులకు దూరం అయ్యాడు. మళ్లీ నాని తమిళ ప్రేక్షకుల అభిమానం దక్కించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పాన్ ఇండియా సినిమాలతో నాని తెలుగు తో పాటు అన్ని భాషల్లో హిట్ కొట్టాలని ఆశ పడుతున్నాడు.శ్యామ్ సింగరాయ్ సినిమాను తెలుగు తో పాటు ఇతర భాషల్లో భారీ ఎత్తున ప్రమోషన్స్ చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో దక్కించుకున్న విజయం ఇతర భాషల్లో దక్కించుకోలేక పోయింది. ఆ తర్వాత కూడా నాని నటించిన కొన్ని సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో విడుదల అయ్యాయి. కానీ ఏ ఒక్కటి కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. ఇటీవల విడుదల అయిన హాయ్ నాన్న సినిమాతో అయినా హిందీ మరియు తమిళంలో హిట్ కొట్టాలి అనుకున్న నానికి నిరాశే మిగిలింది. ఇప్పుడు సరిపోదా శనివారం సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో అలరించే ప్రయత్నం చేయబోతున్నాడు.సరిపోదా శనివారం అంటూ విభిన్నమైన టైటిల్ ను పెట్టి, ఫస్ట్ గ్లిమ్స్ విడుదల చేసినప్పటి నుంచి కూడా సినిమా పై అంచనాలు పెరుగుతూ వచ్చాయి. తెలుగు తో పాటు హిందీ, తమిళం, కన్నడం మరియు మలయాళంలో కూడా ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు. ఇతర భాషలకు సూర్య శనివారం అంటూ టైటిల్ ను ఖరారు చేయడం జరిగింది. విభిన్నమైన కాన్సెప్ట్ తో వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా లో హీరోయిన్ గా ప్రియాంక అరుల్ మోహన్ నటించింది. కీలక పాత్రలో తమిళ స్టార్ దర్శకుడు ఎస్ జే సూర్య నటించడం విశేషం.హిందీలో పెద్దగా బజ్ లేకపోయినా తమిళంలో మాత్రం ఈ సినిమాకు మంచి క్రేజ్ క్రియేట్ అయ్యింది. తమిళ దర్శకుడు కమ్ నటుడు అయిన ఎస్‌జే సూర్య ఈ సినిమాలో కీలక పాత్రలో నటించడం ద్వారా అక్కడి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా కచ్చితంగా మినిమం ఓపెనింగ్స్ ను దక్కించుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే ఎస్ జే సూర్య వల్ల మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు లేక పోలేదు అంటూ సినీ వర్గాల వారు అంటున్నారు.నాని కి కూడా ఈ సినిమా అక్కడ ఇక్కడ అన్ని చోట్ల మంచి విజయాన్ని తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయనే నమ్మకంను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 29న సరిపోదా శనివారం పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల అవ్వబోతుంది. నాని ఇప్పటికే చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. వివేక్ ఆత్రేయతో ఇంతకు ముందు చేసిన సినిమా విషయంలో జరిగిన తప్పు ఇప్పుడు జరగకుండా చూసుకున్నట్లుగా నాని ఒక ఇంటర్వ్యూలో చెప్పడం విశేషం.

# ఎన్టీఆర్ - నీల్.. బడ్జెట్ గట్టిగానే..



యంగ్ టైగర్ ఎన్టీఆర్ రీసెంట్ గా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో "డ్రాగన్" మూవీని గ్రాండ్ గా ప్రారంభించిన సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. "ఆర్ఆర్ఆర్" తర్వాత ఎన్టీఆర్ మార్కెట్ 400 కోట్లకి రీచ్ అయ్యింది. "ఆర్ఆర్ఆర్" తో గ్లోబల్ లెవల్ లో ఇమేజ్ తెచ్చుకున్న జూనియర్ ఎన్టీఆర్ సోలోగా "దేవర" సినిమాతో తన మార్కెట్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు."దేవర" మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ఈ సినిమా బిజినెస్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. 300 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమాపై 350ం కోట్ల బిజినెస్ వరల్డ్ వైడ్ గా జరిగిందంట. కచ్చితంగా "దేవర" మూవీ ఎన్టీఆర్ కెరియర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ ని అందుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. అలాగే బెస్ట్ ఓపెనింగ్స్ కూడా వస్తాయని భావిస్తున్నారు.ఈ సినిమా ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. "దేవర" మూవీ నుంచి వచ్చిన రెండు సాంగ్స్ కి సూపర్ హిట్ టాక్ వచ్చింది. నెక్స్ట్ రాబోయే పాటలకి కూడా ఇదే స్థాయిలో సాలిడ్ రెస్పాన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రశాంత్ నీల్ తో చేయబోయే సినిమా గురించి తారక్ ఫ్యాన్స్ గర్వంగా ఫీల్ అయ్యే న్యూస్ ఒకటి బయటకొచ్చింది. "డ్రాగన్" సినిమాని ఏకంగా 350 కోట్ల బడ్జెట్ తో నిర్మించబోతున్నారంట.ప్రశాంత్ నీల్ కెరియర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో చేయబోయే సినిమా ఇదని తెలుస్తోంది. నిజానికి ఇది ప్రశాంత్ నీల్ డ్రీమ్ ప్రాజెక్ట్ అంట. అయితే మొదట దర్శకుడిగా తన స్టామినా ప్రూవ్ చేసుకున్న తర్వాత "డ్రాగన్" సినిమాని చేయాలని అనుకున్నారంట. ఆరంభంలోనే భారీ బడ్జెట్ అంటే ఎవరు ముందు రారని భావించి ఇంత కాలం వెయిట్ చేసారంట. ఈ సినిమా కథ కూడా ప్రశాంత్ నీల్ ఎప్పుడో సిద్ధం చేసుకున్నారంట.ఫైనల్ గా ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా డైరెక్టర్ గా ప్రూవ్ చేసుకోవడంతో బడా నిర్మాతలు ముందుకొచ్చి ఈ ఆయనపై భారీ బడ్జెట్ లు పెట్టడానికి రెడీ అయ్యారు. "డ్రాగన్" మూవీ బడ్జెట్ కి మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సిద్ధం కావడంతో ప్రశాంత్ నీల్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ ని పట్టాలు ఎక్కిస్తున్నారు. 2026 సంక్రాంతి కానుకగా ఈ సినిమాని నిర్మాతలు తీసుకురావాలని అనుకుంటున్నారు. దీంతో ప్రశాంత్ నీల్ కూడా "డ్రాగన్" మూవీపై పూర్తిస్థాయిలో ఫోకస్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది.

# 'వరల్డ్ ఆఫ్ వాసుదేవ్'.. కిరణ్ అబ్బవరం సాంగ్ విన్నారా?



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. రాజావారు రాణిగారు మూవీతో తెలుగు ఇండస్ట్రీకి హీరోగా పరిచయమైన ఆయన.. ఎస్ ఆర్ కళ్యాణమండపం సినిమాతో సూపర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత వరుస చిత్రాలతో అలరించారు. ఇప్పుడు ఏకంగా పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. క చిత్రంతో త్వరలో సందడి చేయనున్నారు.1970స్ బ్యాక్ డ్రాప్ లో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న కసినిమాను సుజిత్, సందీప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్ మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. మూవీపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేశాయి. అదే జోష్ తో రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ ప్రోమోను రిలీజ్ చేశారు.చెప్పినట్లు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ ఫుల్ సాంగ్ ను నేడు విడుదల చేశారు మేకర్స్. 'ఏ మొదలు తుదలు లేని ప్రయాణం. ఏ అలుపూ సొలుపూ లేని విహారం. ఏ చెరలు తెరలు తెలియని పాదం..ఈ మజిలీ ఒడిలో ఒదిగిన వైనం అంటూ సాగుతున్న పాట మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. పల్లెటూరి వాతావరణంతో ఉన్న ఈ సాంగ్.. మూవీ ట్రాక్ ఎలా ఉంటుందో క్లారిటీ ఇచ్చేసింది. హీరో క్యారెక్టరైజేషన్ కూడా చెబుతోంది.శనపతి భరద్వాజ్ పాత్రుడు రాసిన వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ పాటకు సామ్ సీఎస్ బ్యూటిఫుల్ మ్యూజిక్ అందించారు. అందుకు తగ్గట్లు కపిల్ కపిలన్ పాడి తన గాత్రంతో అలరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సాంగ్ ఫుల్ వైరల్ గా మారింది. మంచి వ్యూస్ దక్కించుకుంటోంది. అయితే కొత్త పాయింట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే ప్రకటించారు.ఈ చిత్రంలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. కిరణ్ అబ్బవరం నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఈ మూవీతో కిరణ్ అబ్బవరం ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.

# రాకీ మీట్స్ దేవ.. ఏంటి స్పెషల్



కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. శాండల్ వుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంత చేసుకున్న ఆయన.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నారు. తన యాక్టింగ్ తో మంచి ప్రశంసలు అందుకుంటున్నారు. తెలుగులో స్టార్ హీరో రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుజ్జిబాబు కాంబోలో రానున్న సినిమాలో కీలక పాత్ర పోషించనున్నారు. దీంతోపాటు మరో సినిమాకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది.అయితే శివరాజ్ కుమార్ తొలిసారి తెలుగులో గౌతమీపుత్ర శాతకర్ణి సినిమాలో నటించారు. కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్ మూవీతో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఇప్పుడు కోలీవుడ్ దర్శకుడు అద్వైత్ తో తన 131 సినిమా కోసం వర్క్ చేస్తున్నారు. కన్నడ- తెలుగు బైలింగ్వల్ ఫిల్మ్ గా రానున్న ఈ మూవీ షూటింగ్ ఇటీవల మొదలైంది. శివరాజ్ కుమార్ ఈ సినిమాలో పవర్ ఫుల్ క్యారెక్టర్ దేవగా కనిపించనున్నారు.దీంతో ఈ సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ మూవీ సెట్స్ కు తాజాగా స్టార్ హీరో యశ్ వచ్చారు. సెట్స్ అంతా కలియతిరిగారు. మూవీ టీమ్ తో మాట్లాడారు. ఆ తర్వాత శివరాజ్ కుమార్ తో కాసేపు డిస్కస్ చేశారు. అందుకు సంబంధించిన వీడియోను రాకీ మీట్స్ దేవ పేరుతో Shivanna131 మేకర్స్.. నెట్టింట పోస్ట్ చేశారు. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.అయితే యష్ ప్రస్తుతం టాక్సిక్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మాలీవుడ్ దర్శకురాలు గీతా మోహన్ దాస్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల షూటింగ్ స్టార్ట్ అయిన ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ నటిస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ సినిమా. కేజీఎఫ్ సిరీస్ విజయాల తర్వాత యశ్ చేస్తున్న మూవీ కావడంతో సినీ ప్రియుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.మరోవైపు, శివరాజ్ కుమార్ 131వ మూవీని భువనేశ్వరి పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ ఎన్ రెడ్డి, సుధీర్ పి నిర్మిస్తున్నారు. సామ్ సీఎస్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు ఏజే శెట్టి సినిమాటోగ్రఫర్ గా పనిచేస్తున్నారు. బెంగుళూరులోని కంఠీరవ స్టూడియోలో ఇటీవల స్టార్ట్ అయింది షూటింగ్. అయితే ఇప్పుడు యశ్ సెట్స్ కు రావడంతో.. ఆయన క్యామియో రోల్ చేస్తున్నారా అని కొందరు అడుగుతున్నారు. మరి ఇది నిజమో కాదో తెలియాలంటే వేచి చూడాలి.

# వినేశ్‌కు రూ.16 కోట్ల క్యాష్ ప్రైజ్ వచ్చిందా? సోమ్‌వీర్ రాథీ ఏమన్నారంటే?



పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హతకు గురై పతకం చేజార్చుకున్న వినేశ్ ఫొగాట్‌కు భారత్‌లో అపూర్వ స్వాగతం లభించిన సంగతి తెలిసిందే. 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు ముందు 100 గ్రాములు అధిక బరువు ఉన్న కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. హరియాణాలోని స్వగ్రామం బలాలికి చేరుకున్న ఫొగాట్‌కు స్థానికులు లడ్డూలను బహుమతిగా అందించారు. తమ గ్రామం తరఫున కొంత ప్రైజ్‌మనీని (దాదాపు రూ. 21 వేలు) కూడా ఇచ్చారు. మరికొన్ని సంస్థలు కూడా పెద్ద మొత్తంలో క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించాయని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. దాదాపు రూ. 16 కోట్ల వరకు ఇలా క్యాష్ ప్రైజ్ రూపంలో వచ్చాయని కథనాలు రావడంతో వినేశ్ భర్త సోమ్‌వీర్ రాథీ స్పందించారు."వినేశ్ ఫొగాట్ ఎలాంటి ప్రైజ్‌మనీని అందుకోలేదు. ఆర్గనైజేషన్లు, బిజినెస్‌మేన్, సంస్థలతోపాటు ఇతర పార్టీల నుంచి ఎలాంటి క్యాష్ ప్రైజ్ రాలేదు. అందులో ఎలాంటి వాస్తవం లేదు. శ్రేయోభిలాషులంతా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు. ఇది కేవలం మమ్మల్ని వ్యక్తిగతంగా బాధించడమే కాకుండా.. సమాజ విలువలకే నష్టం. ఇలాంటి ప్రకటనలు కేవలం చౌకబారు ప్రజాదరణ కోసం చేసేవే" అని సోమ్‌వీర్ పోస్టు చేశారు.

**అప్పీలు తిరస్కరణపై కాస్ ఏమన్నదంటే?**

తనపై పడిన అనర్హత వేటును తొలగించి కనీసం రజత పతకమైనా ఇవ్వాలని వినేశ్ చేసిన అప్పీలును కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ తిరస్కరించింది. పలుమార్లు వాయిదా వేసిన తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా తిరస్కరణకు గల కారణాలను కాస్ వెల్లడించింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నిబంధనల ప్రకారం ఏ రెజ్లరైనా బరువు నిరూపించుకోవడంలో విఫలమైతే అనర్హతకు గురికావాల్సి ఉంటుంది. అలాంటి అప్పీళ్లను కాస్ తిరస్కరించే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. యూడబ్ల్యూడబ్ల్యూ రూల్స్ ఆర్టికల్ 7 ప్రకారం నిర్ణీత బరువు బాధ్యత రెజ్లర్‌పైనే ఉంటుంది. అథ్లెట్ కూడా చాలా అనుభవం కలిగినవారే, ఇందులో ఎక్కడా వివక్షను చూపించలేదని కాస్ స్పష్టంచేసింది.

# ఒకే ఓవర్‌లో 39 పరుగులు.. యువీ రికార్డును అధిగమించిన డేరియస్ విస్సెర్



టీ20 ప్రపంచ కప్ 2026 మెగా టోర్నీ కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈస్ట్ ఆసియా-పసిఫిక్ సబ్ రీజనల్‌లో భాగంగా సమోవా-వనువాటు దేశాల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ క్రమంలో సమోవా బ్యాటర్ డేరియస్ విస్సెర్ అరుదైన ఘనత సాధించాడు. ఆరు సిక్సుల వీరుల జాబితాలో చేరాడు. కానీ, వరుసగా మాత్రం కొట్టలేదు. ఒకే ఓవర్‌లో 39 పరుగులు రాబట్టాడు. సమోవా ఇన్నింగ్స్‌లోని 15వ ఓవర్‌ను వనువాటు బౌలర్ నిలిన్ నిపికో వేశాడు. సమోవా బ్యాటర్ డేరియస్ విస్సెర్ ఆరు సిక్స్‌లు కొట్టాడు. అదనంగా మూడు నో బాల్స్ కూడా పడటంతో.. ఒకే ఓవర్‌లో (6, 6, 6, నోబాల్, 6, 0, నో బాల్, నో బాల్‌6, 6) ఎక్కువ పరుగులు వచ్చేశాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటి వరకు యువీ కాకుండా.. కీరన్ పొలార్డ్ (2021), నికోలస్ పూరన్ (2024), దీపేంద్ర సింగ్ (2024) మాత్రమే 36 పరుగులు చేశారు. 2007 పొట్టి కప్‌లో ఇంగ్లాండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్‌లో యువరాజ్ వరుసగా ఆరు సిక్స్‌లు కొట్టిన సంగతి తెలిసిందే. పొలార్డ్ కూడా వరుసగా ఆరు సిక్స్‌లు బాదేశాడు.సమోవా తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీ (62 బంతుల్లో 132 పరుగులు: 14 సిక్స్‌లు, 5 ఫోర్లు) సాధించిన తొలి ఆటగాడిగానూ డేరియస్ రికార్డు సృష్టించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన సమోవా నిర్ణీత 20 ఓవర్లలో 174 పరుగులకు ఆలౌటైంది. డేరియస్ శతకం చేయగా.. కెప్టెన్ కలేబ్ జస్మత్ (16) మాత్రమే రెండంకెల స్కోరు సాధించడం గమనార్హం. అతడి తర్వాత అదనపు పరుగులే (10) ఎక్కువ. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వనవాటు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో 10 పరుగుల తేడాతో సమోవా విజయం సాధించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com